PRJI REGD NO. TGTEL/26/A4986

పవర్ తెలుగు

ప్రభాత కిరణమే
సత్యానికి వారధి

5 DOTS NETWORK

మేడ్చల్--మల్కాజిగిరి బుధవారం 25-11-2026 సంపుటి : 01, సంచిక : 146 పేజీలు : 08 వెల రూ./-4 www.prabhathakiranam.com

Medchal malkajigiri volume:01, issue:146, pages:08 price : Rs./-4 Wednesday - 25-11-2026 Circulated to Telangana, published from medchal malkajigiri

తెలంగాణ మహిళలకు చిలకపచ్చ చీరలు

- ఈ నెల 26న ప్రారంభించనున్న రేవంత్ రెడ్డి
- నవంబర్ 26న తెలంగాణలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ చీరల పంపిణీ
- నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు పైబడిన కోటి మంది మహిళలకు లబ్ధి


2లో

రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలకు 'ఇందిరమ్మ చీరల' పంపిణీ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి మంది మహిళలకు రామచిలుక రంగు (ప్యారెట్ గ్రీన్) చీరలను అందించనున్నారు. ఆహార భద్రత లేదా రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని 18 ఏళ్లకు పైబడిన మహిళలను ఈ పథకానికి లబ్ధిదారులుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 65 లక్షల మంది, పట్టణ ప్రాంతాలకు చెందిన 35 లక్షల మంది మహిళలు ఉన్నారు. మొత్తం కోటి చీరల్లో 6.30 మీటర్ల పొడవు కలిగిన పాలిస్టర్ చీరలు 95 లక్షలు కాగా, 9 మీటర్ల పొడవు ఉండే పాలీ-కాటన్ చీరలు 5 లక్షలు ఉన్నాయి. స్థానిక చేనేత రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు సిరిసిల్ల తదితర ప్రాంతాల్లోని నేత కార్మికులకు చేతినిండా పని కల్పించే ఉద్దేశంతో ఈ చీరల తయారీ బాధ్యతలను వారికి అప్పగించారు. ఈ పంపిణీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను వినియోగిస్తున్నారు. అర్హులైన మహిళలు తమ గ్రామాలు, వార్డుల్లోని పంపిణీ కేంద్రాల వద్ద రేషన్ కార్డు, ఆధార్ వివరాలను సమర్పించి చీరలను తీసుకోవచ్చు. వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని నవంబర్ 19న ప్రారంభించాలని తొలుత నిర్ణయించినప్పటికీ, అనివార్య కారణాలతో నవంబర్ 26కు రీషెడ్యూల్ చేశారు. జిల్లా కలెక్టర్లు, జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రుల పర్యవేక్షణలో ఈ పంపిణీ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది.

కేటీఆర్ బయటపెట్టిన తర్వాతనే రేవంత్ ప్రభుత్వం బ్యాక్ డేట్‌తో ఉత్తరాలు రాసింది

- పల్నాడు వాటర్ గ్రిడ్ అంశంపై రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- ప్రాజెక్టు వివాదంలో ప్రభుత్వం వెనుకటి తేదీతో లేఖలు రాసిందన్న మాజీ మంత్రి హరీశ్ రావు
- చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు నోరు లేపుతున్నారని విమర్శ


2లో

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ అంశంలో తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష - మిగతా 2 లో

గుడ్ న్యూస్.. హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత రిజిస్ట్రేషన్

- ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు రూ.50 నుంచి రూ.60 లక్షల ఆస్తి ఇస్తున్నామన్న పొంగులేటి
- ఇందిరమ్మ టవర్స్‌కు టీజీ రెరా గుర్తింపు లభించిందని వెల్లడి
- హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణమే లక్ష్యమన్న మంత్రి



హైదరాబాద్ లో పేదలకు సొంతిల్లు అందించే లక్ష్యంతో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి దాదాపు రూ.50 నుంచి రూ.60 లక్షల విలువైన ఆస్తిని సమకూర్చడంతో పాటు, ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సామాన్యుల సొంతింటి కలను సాకారం - మిగతా 2 లో

సంజయ్ గాంధీని దొంగ అన్నందుకు క్లాస్‌మేట్‌ను కొట్టా



- పాఠశాల రోజుల్లో జరిగిన ఓ ఆసక్తికర ఘటనను గుర్తు చేసుకున్న ప్రియాంకా గాంధీ
- బాబాయ్ సంజయ్ గాంధీని నిందించిన తోటి విద్యార్థి చెంప చెళ్లుమనిపించిన వైనం
- ఎమర్జెన్సీ తర్వాత క్లాస్‌లో తన పక్కన ఎవరూ కూర్చోలేదన్న రాహుల్ గాంధీ
- ఏడో పుట్టినరోజు వేడుకలకు స్నేహితులు కూడా రాలేదని రాహుల్ ఆవేదన
- సోనియా గాంధీ పుస్తక విడుదల నేపథ్యంలో వెలుగులోకి వచ్చిన ప్రత్యేక వీడియో

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా తమ పాఠశాల - మిగతా 2 లో

బంగారం కొనుగోళ్లు వాయిదా వేయాలన్న మోదీ సలహాకు వ్యాపార సంఘం కృతజ్ఞతలు

- కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలన్న బీజేపీ
- బంగారం కొనుగోళ్ల వాయిదాపై ప్రధాని మోదీ ఇచ్చిన సూచనను సమర్థించిన బీజేపీ
- కాంగ్రెస్ పార్టీ ప్రజలకు, వ్యాపారులకు క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్
- ప్రధాని సూచనతో వ్యాపారులు నష్టాల బారిన పడకుండా కాపాడారన్న సీటీఐ
- కిలో బంగారంపై రూ. 65 లక్షల వరకు తగ్గిన ధరతో కొనుగోలుదారులకు ఊరట


2లో

బంగారం కొనుగోళ్లను కొంతకాలం వాయిదా వేసుకోవాలంటూ గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన సలహా వ్యాపారులను, మదుపర్లను భారీ నష్టాల నుంచి కాపాడిందని బీజేపీ పేర్కొంది. నాడు ప్రధాని

ముగియనున్న జేఈఈ మెయిన్ రిజిస్ట్రేషన్ గడువు

13 లక్షలు దాటిన దరఖాస్తులు



- నేటి రాత్రి 11:50 గంటలతో ముగియనున్న జేఈఈ మెయిన్ సాధారణ రిజిస్ట్రేషన్ గడువు
- ఇప్పటివరకు ఫీజు చెల్లించి ప్రక్రియ పూర్తి చేసుకున్న 13.10 లక్షల మంది అభ్యర్థులు
- మొత్తంగా 15 లక్షలకు పైగా అభ్యర్థుల నుంచి అందిన దరఖాస్తు ఫారమ్‌లు
- రేపటి నుంచి నవంబర్ 26 వరకు రూ.500 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు అవకాశం

గుర్తింపు ధ్రువీకరణ సమస్యలు రాకుండా డిజిలాకర్ ద్వారా లాగిన్ కావాలని - మిగతా 2 లో

సముద్రంలో ఏడుగురు మత్స్యకారుల గల్లంతు

- గాలింపు చర్యలను ముమ్మరం చేయండి: సీఎం చంద్రబాబు ఆదేశం
- వేటకు వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్యకారులు
- తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన చంద్రబాబు
- కోస్ట్‌గార్డ్ నౌకలు నేవీ హెలికాప్టర్‌తో ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు
- కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రంగంలోకి దిగాలన్న వైఎస్ జగన్


2లో

కాకినాడ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లి గల్లంతైన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వారిని గుర్తించేందుకు సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తూ ధైర్యం చెప్పాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏడుగురు మత్స్యకారులు నవంబర్ 4వ తేదీన మోటరైజ్డ్ బోటులో సముద్రంలోకి వేటకు వెళ్లారు. నవంబర్ 10న విశాఖపట్నం హార్బర్‌కు చేరుకుని వేటలో పడిన చేపలను విక్రయించిన అనంతరం తిరిగి సముద్రంలోకి ప్రయాణమయ్యారు. నవంబర్ 14 వరకు

హైదరాబాద్‌లో 'ట్రాఫిక్ రద్దీ ఛార్జీలు'? ఐటీ కారిడార్‌లో పైలట్ ప్రాజెక్టు?

- హైదరాబాద్‌లో ట్రాఫిక్ తగ్గించేందుకు కన్జెషన్ ఛార్జ్ ప్రతిపాదన
- రుసుము చెల్లించేందుకు సిద్ధమన్న వాహనదారులు
- వసూలైన నిధులను ప్రజా రవాణా మెరుగుదలకే వాడాలని సూచన
- ఐటీ కారిడార్‌లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని సిఫార్సు


2 లో..

హైదరాబాద్ నగరంలో నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు 'కన్జెషన్ ఛార్జ్' (రద్దీ రుసుము) అమలు చేయడం ఒక ఉత్తమ మార్గమని బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్ పరిశోధకులు సూచిస్తున్నారు. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు, వసూలు చేసిన రుసుమును ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుదలకు వెచ్చిస్తే, నగర వాహనదారులు ఈ రుసుమును చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని వారి అధ్యయనంలో వెల్లడైంది. బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌కు చెందిన ట్రాన్స్‌పోర్టేషన్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ల్యాబ్, కార్డిఫ్ యూనివర్సిటీ, కింగ్ ఫాహద్ యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం అండ్ మినరల్స్ సంయుక్తంగా భారత ప్రభుత్వ నిధులతో ఈ పరిశోధనను చేపట్టాయి. ఇందులో భాగంగా 435 మంది కారు ప్రయాణికుల అభిప్రాయాలను - మిగతా 2 లో

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 90 సీట్లు గెలుచుకుంటుంది

మొదటిపేజీ తరువాయి – గెలుచుకుని, రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేసే బాధ్యతను తెలంగాణ కాంగ్రెస్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన టీపీసీసీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ, సలహా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 92,35,833 ఓట్లు సాధించి 64 స్థానాలు గెలుచుకుందని, మిత్రపక్షమైన సీపీఐ ఒక స్థానం దక్కించుకుందని సీఎం గుర్తుచేశారు. గతంలో టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలు వరుసగా రెండు పర్యాయాలు గెలిచినట్లే, కాంగ్రెస్ కూడా మళ్లీ గెలిచి పదేళ్ల పాటు అధికారంలో ఉంటుందని చెప్పారు. 2024 ఎన్నికలకు ముందే బీజేపీ 240 సీట్లకు మించి గెలవదని తాను చెప్పిన విషయం నిజమైందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇదే సమయంలో పార్టీ నాయకులకు కూడా ఆయన స్పష్టమైన హెచ్చరిక చేశారు. ప్రభుత్వంపై బహిరంగంగా నెగెటివ్ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, ఎవరు ఏం మాట్లాడుతున్నారో పార్టీ వద్ద పూర్తి సమాచారం ఉందని తెలిపారు. పార్టీ లైన్‌లో నడిచే వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వం నేరుగా ప్రజల్లోకి వెళ్లనుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని, దీని ఆధారంగానే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కేంద్రానికి లేఖ రాశారని ఆయన వివరించారు.

హైదరాబాద్ కు బాంబు బెదిరింపులు.. అప్రమత్తమైన పోలీస్ శాఖ

మొదటిపేజీ తరువాయి – చర్యలు చేపట్టారు. నగర ప్రజల భద్రతకు ఎలాంటి ఢోకా లేదని, ఎవరూ భయాందోళనలకు గురికావద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.ఈ హెచ్చరికల నేపథ్యంలో నగరంలోని అనుమానిత, రద్దీ ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా యాంటీ సబోటేజ్ తనిఖీలు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పోలీసుల గస్తీని, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత ముమ్మరం చేశారు. కీలక కూడళ్లు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసి అనుమానితులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. మరోవైపు, ఈ బెదిరింపు ఈమెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పంపారు అనే వివరాలను రాబట్టేందుకు నగర సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. డిజిటల్ ఆధారాలు, ఐపీ అడ్రస్‌లను విశ్లేషిస్తూ నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సోషల్ మీడియాలో గానీ, బయట గానీ వచ్చే నిరాధారమైన వదంతులను ఎవరూ నమ్మవద్దని, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసి భయాందోళనలు సృష్టించవద్దని నగర ప్రజలకు సీపీ విజ్ఞప్తి చేశారు. నగరంలో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనించినా, లేదా గుర్తుతెలియని బ్యాగులు, వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ '112' ద్వారా సమాచారం అందించాలని సూచించారు. హైదరాబాద్ పోలీస్ విభాగం 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రతి ఒక్కరి రక్షణకు కట్టుబడి ఉందని అధికారులు భరోసా ఇచ్చారు.

నవంబర్ చివరి వారంలో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

మొదటిపేజీ తరువాయి – నెలాఖరులో ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. అయితే దీనిపై తీర ప్రాంత ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రస్తుతానికి ఎలాంటి తుపాను హెచ్చరికలు జారీ చేయలేదని వాతావరణ నిపుణులు స్పష్టం చేశారు. విశాఖపట్నం తుపాను హెచ్చరికల కేంద్రం అధిపతి పి.ఎల్.ఎన్. మూర్తి తెలిపిన వివరాల ప్రకారం... నవంబర్ 27 నుంచి డిసెంబర్ 2 మధ్య కాలంలో దక్షిణ అండమాన్ సముద్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడవచ్చు. ఇది క్రమంగా బలపడి అల్పపీడనంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ఇది మరింత బలపడి వాయుగుండంగా మారుతుందా లేదా అనే అంశంపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. ఒకవేళ బలపడినా కూడా, అది శ్రీలంక లేదా తమిళనాడు తీరం వైపు వయనించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ వైపు వస్తుందని చెప్పలేమని ఆయన వివరించారు. దీని తీవ్రత, ప్రయాణించే మార్గానికి సంబంధించి ఐఎండీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదని తెలిపారు. సాధారణంగా ఉపరితల ఆవర్తనం అనేది వాతావరణ వ్యవస్థలలో అత్యంత ప్రాథమిక దశ మాత్రమేనని, ఇలా ఏర్పడే ప్రతి ఆవర్తనం తుపానుగా మారదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. నవంబర్ 27 తర్వాత అల్పపీడనం ఏర్పడిన అనంతరమే దీని తదుపరి కదలికలపై ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంటుంది.

తూర్పు గాలుల ప్రభావంతో వర్షాలు: మరోవైపు, ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో కురుస్తున్న వర్షాలకు, నెలాఖరులో రాబోయే ఆవర్తనానికి ఎలాంటి సంబంధం లేదని ఐఎండీ స్పష్టం చేసింది. తూర్పు గాలుల (ఈస్టర్లీ వేవ్స్) ప్రభావంతో వచ్చే కొద్దిరోజులు పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది.కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమ ప్రాంతాల్లో నవంబర్ 22 నుంచి 28 వరకు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా నవంబర్ 23 నుంచి 26 మధ్య ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలు ఉన్నాయి. తమిళనాడు, పుదుచ్చేరిలలో నవంబర్ 23 నుంచి 27 వరకు భారీ వర్షాలు, కేరళలో నవంబర్ 24 నుంచి 26 వరకు అక్కడక్కడా భారీ వర్షాలు పడవచ్చు. అండమాన్ నికోబార్ దీవుల్లో రాగల రెండు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ తీరానికి ప్రస్తుతం ఎలాంటి తుపాను ముప్పు లేదా రెడ్ అలర్ట్ లేదని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని అధికారులు సూచించారు. వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు విడుదల చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు.

ముగియనున్న జేఈఈ మెయిన్ రిజిస్ట్రేషన్ గడువు

మొదటిపేజీ తరువాయి – ఎన్‌టీఏ సూచన జేఈఈ (మెయిన్) 2027 సెషన్-1 దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) కీలక వివరాలను వెల్లడించింది. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు ఇచ్చిన గడువు ఆదివారం రాత్రి 11:50 గంటలతో ముగియనుండగా, అప్పటికే 13.10 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఫీజు చెల్లించి ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపింది. సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా ఎన్‌టీఏ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇప్పటివరకు మొత్తం 15,04,866 రిజిస్ట్రేషన్ ఫారమ్‌లు సమర్పించగా, అందులో 13,10,493 మంది అభ్యర్థులు ఫీజు చెల్లింపును విజయవంతంగా పూర్తి చేశారు. సాధారణ ఫీజుతో దరఖాస్తు చేసుకునేందుకు నవంబర్ 22 రాత్రి 11:50 గంటల వరకే తుది అవకాశమని స్పష్టం చేసింది. ఆ తర్వాత దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రూ.500 ఆలస్య రుసుము చెల్లించాల్సి ఉంటుందని, లేట్ ఫీజుతో నవంబర్ 26 రాత్రి 11:50 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని పేర్కొంది. అభ్యర్థులు తమ దరఖాస్తులను అసంపూర్తిగా వదిలేయవద్దని ఎన్‌టీఏ సూచించింది. తదుపరి దశల్లో గుర్తింపు ధ్రువీకరణ, బయోమెట్రిక్ ప్రక్రియల్లో ఎలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకు డిజిలాకర్, జన్ పరిచయ్ లేదా ఈ-ప్రమాణ్ ద్వారా లాగిన్ కావాలని స్పష్టం చేసింది. ఆన్‌లైన్ ఫారమ్ నింపే ముందే డిజిలాకర్ ద్వారా రీ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించింది. అలాగే దేశీయ, విదేశీ అభ్యర్థులకు పౌరసత్వం, ఆధార్ వివరాల ఎంపికలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టమైన మార్గదర్శకాలను కూడా ఎన్‌టీఏ జారీ చేసింది.

గుడ్ న్యూస్.. హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత రిజిస్ట్రేషన్



మొదటిపేజీ తరువాయి – చేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇందిరమ్మ టవర్స్‌కు తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీ రెరా)లో రిజిస్ట్రేషన్ పూర్తి కావడం ఒక కీలక ముందడుగు అని, ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టు చరిత్రలోనే తొలిసారిగా రెరాలో నమోదు కావడం ప్రజా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పేదల కోసం ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలో దాదాపు లక్ష ఫ్లాట్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశలో మలక్‌పేట, కుత్బుల్లాపూర్ వంటి ప్రాంతాల్లో చేపట్టిన ఇందిరమ్మ టవర్లకు రెరా అనుమతులు లభించాయి. ప్రభుత్వం ఉచితంగా స్థలాన్ని అందించడమే కాకుండా, లబ్ధిదారుల పేరిట అవిభక్త భూమి వాటాను (యూడీఎస్) నమోదు చేయనుంది. ఈ ప్రాజెక్టుకు రెరా చట్టబద్ధమైన గుర్తింపు రావడంతో లబ్ధిదారుల హక్కులకు పూర్తి భద్రత లభించనుంది. అంతేకాకుండా, లబ్ధిదారులు తమ వాటా సొమ్ము చెల్లించడానికి బ్యాంకుల నుంచి గృహ రుణాలు పొందడం మరింత సులభతరం అవుతుంది. నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి, లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసిన సేల్ డీడ్లను అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

హైదరాబాద్‌లో 'ట్రాఫిక్ రద్దీ ఛార్జీలు'?.. ఐటీ కారిడార్‌లో పైలట్ ప్రాజెక్టు?

మొదటిపేజీ తరువాయి – సేకరించగా, ప్రయాణ సమయం ఆదా కావడమే తమకు అత్యంత ప్రధానమైన ప్రయోజనమని అత్యధికులు అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న వాహనాల సంఖ్యతో పాటు రోడ్ల వెడల్పులో వ్యత్యాసాలు, పాదచారుల సౌకర్యాల కొరత, రహదారులపై పార్కింగ్, అశాస్త్రీయ జంక్షన్ల వల్లే ట్రాఫిక్ సమస్య జటిలమవుతోందని ప్రొఫెసర్ ప్రశాంత సాహు విశ్లేషించారు. ఐటీ కారిడార్ వంటి అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని పరిశోధకులు సిఫార్సు చేశారు. హైటెక్ సిటీలోని సైబర్ టవర్స్ వద్ద గంటకు సగటున 10 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, వీటిలో అత్యధిక శాతం సింగిల్ ఆక్యుపెన్సీ వాహనాలేనని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. హైదరాబాద్,



రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో వాహనాల సంఖ్య 2025 నాటికే 94.78 లక్షలకు చేరగా, 2026 చివరి నాటికి కోటి మార్కుకు చేరువవుతుందని అంచనా. ఈ నేపథ్యంలో, కన్జెషన్ ఛార్జ్ ద్వారా సమకూరిన నిధులతో బస్సు సర్వీసులు, ఫుట్‌పాత్‌లు, ఇతర ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగుపరిస్తే ఆశించిన ఫలితాలు వస్తాయని అధ్యయనం పేర్కొంది. అయితే, ఇది కేవలం పరిశోధనలోని సిఫార్సు మాత్రమేనని, ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయం కాదని పరిశోధక బృందం స్పష్టం చేసింది.

కేటీఆర్ బయటపెట్టిన తర్వాతనే రేవంత్ ప్రభుత్వం బ్యాక్ డేట్‌తో ఉత్తరాలు రాసింది

బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయి, తప్పించుకునేందుకు ఎదురుదాడి చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆరోపించారు.పల్నాడు ప్రాజెక్టు టెండర్ల వ్యవహారాన్ని పత్రికలు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బయటపెట్టిన తర్వాతనే రేవంత్ ప్రభుత్వం బ్యాక్ డేట్‌తో ఉత్తరాలు రాసిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు 2025 జనవరి 24నే టెండర్లు పిలిచారని, అప్పుడే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. నీటిపారుదల శాఖ మంత్రి సొంత జిల్లాలో ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేదని, తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు గొంతు పెంచితే సరిపోదని ఆయన మండిపడ్డారు. మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వివాదంపై స్పందిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలని తెలిపారు. 2022 ఫిబ్రవరి 16న నాటి వైఎస్ జగన్ ప్రభుత్వం జీవో నెం. 56 జారీ చేసినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ విషయాన్ని గుర్తించి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్ట్ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశామని సీఎం వివరించారు. ఇదే సమయంలో, ఆంధ్రప్రదేశ్ అధికారులు స్పందిస్తూ.. కేటాయించిన వాటా నుంచే 1.865 టీఎంసీల తాగునీటిని తీసుకుంటున్నామని, దీనికి కొత్త అనుమతులు అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు.



సంజయ్ గాంధీని దొంగ అన్నందుకు క్లాస్‌మేట్‌ను కొట్టా



రోజుల నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. 1977 నాటి ఎమర్జెన్సీ అనంతరం తమ కుటుంబం ఎదుర్కొన్న పరిస్థితులు, ఆ సమయంలో పాఠశాలలో ఎదురైన అనుభవాలను వారు తాజా వీడియో సంభాషణలో గుర్తు చేసుకున్నారు. తమ తల్లి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' (దీవశ్రీశీఅస్త్రఱఅస్త్ర: ూా జీశీబతీఅవఎ శీట ూశీజవ) పుస్తకావిష్కరణ సందర్భంగా సోషల్ మీడియాలో ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ఈ సంభాషణలో సోనియా గాంధీతో పాటు రాహుల్, ప్రియాంక పాల్గొన్నారు. 1977 ఎన్నికల్లో ఇందిరా గాంధీ ఓటమి పాలైన తర్వాతి రోజులను ప్రియాంక ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆ సమయంలో పాఠశాలలో ఒక బాలుడు తన వద్దకు వచ్చి "తేరా చాచా జైల్ మే హై, చోర్ హై తేరా చాచా" (మీ బాబాయ్ జైల్లో ఉన్నాడు.. మీ బాబాయ్ ఒక దొంగ) అని సంజయ్ గాంధీని ఉద్దేశించి దూషించాడని ప్రియాంక తెలిపారు. ఆ మాట వినగానే తీవ్ర కోపంతో ఆ బాలుడి చెంప పగలగొట్టానని ఆమె చెప్పారు. దెబ్బ తిన్న ఆ పిల్లాడు ఏడుస్తూ టీచర్‌కు ఫిర్యాదు చేయడంతో, చివరకు తనకు చీవాట్లు పడ్డాయని ఆమె నవ్వుతూ గుర్తు చేసుకున్నారు. ఇదే క్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ఎమర్జెన్సీ ముగిసిన తర్వాత తనకూ పాఠశాలలో క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యాయని వివరించారు. ఆ సమయంలో తరగతి గదిలో తన పక్కన కూర్చోవడానికి ఎవరూ ఇష్టపడలేదని తెలిపారు. అంతేకాకుండా, తన ఏడో పుట్టినరోజు వేడుకలకు స్నేహితులను ఆహ్వానించినప్పటికీ దాదాపు ఎవరూ రాలేదని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులుగా తమ ఇద్దరి వ్యక్తిత్వాల మధ్య ఉన్న తేడాలను కూడా ఈ సందర్భంగా వారు వెల్లడించారు. తాను క్రమశిక్షణతో ఉంటూ, పాఠశాల నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించే వ్యక్తినని, స్కూల్ ప్రిఫెక్ట్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించానని ప్రియాంక చెప్పారు. మరోవైపు రాహుల్ మాత్రం తాను కాస్త తిరుగుబాటు ధోరణితో ఉండేవాడినని, ఉపాధ్యాయులను ఎక్కువగా ప్రశ్నలు అడుగుతూ క్లాస్‌లో కాస్త గందరగోళం సృష్టించేవాడినని సరదాగా అంగీకరించారు. కాగా, సోనియా గాంధీ రాసిన తాజా పుస్తకంలో ఎమర్జెన్సీ సమయంలో సంజయ్ గాంధీ పోషించిన పాత్ర, ఆ పరిణామాలపై ఇందిరా గాంధీలో కలిగిన భావనల వంటి పలు చారిత్రక కోణాలను స్పృశించారు. ప్రస్తుతం రాహుల్, ప్రియాంకల చిన్ననాటి ముచ్చట్లకు సంబంధించిన ఈ వీడియో నెట్టింట ఆసక్తికరంగా మారింది.

ప్రధాని మోదీతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ఫోన్ సంభాషణ

మొదటిపేజీ తరువాయి – రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధ సంక్షోభాన్ని కేవలం చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం సాయంత్రం ప్రధాని మోదీతో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన వివరాలను భారత ప్రధానమంత్రి కార్యాలయం అధికారికంగా విడుదల చేసింది. పీఎంఓ ప్రకటన ప్రకారం.. రష్యాతో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిణామాలపై తన అభిప్రాయాలను అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రధాని మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారంలో భారత్ ఎల్లప్పుడూ అనుసరించే 'మానవతా దృక్పథాన్ని' (ఎబఎూఅ-ఎవత్‌తీఅఎ ఘజూజూతీశీఎష్ట్ర) పునరుద్ఘాటించారు. వివాదాలను కేవలం చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలనేది భారత్ యొక్క స్థిరమైన విధానమని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన అన్ని రకాల ప్రయత్నాలకు తమ వంతు సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని తెలిపారు. అలాగే, ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వివిధ రంగాలలో భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై కూడా నేతలిద్దరూ చర్చించారు. మరోవైపు, ఈ ఫోన్ సంభాషణపై ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. యుద్ధాన్ని ముగింపు దశకు తీసుకువచ్చేందుకు అవసరమైన దౌత్య ప్రక్రియలు, తదుపరి చర్యలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు పేర్కొంది. రాబోయే అబూదాబీ సమావేశ ఎజెండా కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని జెలెన్‌స్కీ తెలిపారు. ఉక్రెయిన్ ఎల్లప్పుడూ నిర్మాణాత్మక వైఖరితోనే ఉందని, రష్యా నుంచి కూడా యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించే విధంగా అలాంటి చొరవే అవసరమని ఆయన పేర్కొన్నారు. "ఇది యుద్ధాన్ని కొనసాగించాల్సిన సమయం కాదు.. ముగించాల్సిన సమయం అని రష్యా నాయకత్వంతో సహా అందరికీ ప్రధాని మోదీ గతంలో పలుమార్లు స్పష్టంగా చెప్పారు. ఈ నేపథ్యంలో యుద్ధానికి ముగింపు పలికేలా భారత్ తన వంతుగా ఎలాంటి చర్యలు తీసుకోగలదో గుర్తించడం, ఇతర దేశాల నాయకులతో సంప్రదింపులు జరపడం ఎంతో కీలకం" అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. నల్ల సముద్రంలో నిలిచిపోయిన ధాన్యపు ఎగుమతులు, ఆహార భద్రత అంశంపై కూడా ఇరువురు నేతలు చర్చించారు. ఆహార రవాణా కారిడార్ల పునరుద్ధరణలో మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఈ విషయంలో భారత్ చేసే ప్రయత్నాల కోసం తాము ఎదురుచూస్తున్నామని ఉక్రెయిన్ తెలిపింది. సముద్ర మార్గాలను అడ్డుకోవడం వల్ల రష్యా ఆర్థిక వ్యవస్థతో పాటు వివిధ దేశాల్లోని కోట్లాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అట్లాంటాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, ఈ సంక్షోభ పరిష్కారం కోసం భారత్ నిరంతరం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. పౌర నౌకలు మరియు నావికులపై దాడులు జరగకుండా చూడటం, నల్ల సముద్రం ద్వారా ధాన్యపు ఎగుమతులను పునరుద్ధరించడం, అలాగే ఇంధన మౌలిక వసతులపై దాడులు జరగకుండా చూడటం అనే మూడు ప్రధాన అంశాలపై భారత్ రష్యా, ఉక్రెయిన్ మరియు యూరప్ దేశాలతో చర్చిస్తోందని తెలిపారు.

సముద్రంలో ఏడుగురు మత్స్యకారుల గల్లంతు



మొదటిపేజీ తరువాయి – వారు తమ కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపారు. ఆ తర్వాత నుంచి వారి నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. అయితే నవంబర్ 18న ఒడిశాలోని పారాదీప్ పోర్టు సమీపంలో వీరి బోటు ఉన్నట్లు గుర్తించినప్పటికీ, నవంబర్ 19 నుంచి పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. బోటులోని ఏడుగురు మత్స్యకారుల మొబైల్ ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాయని, బోటుకు అమర్చిన జీపీఎస్ ట్రాన్స్‌పాండర్ ఆన్ చేయకపోవడం వల్ల శాటిలైట్ లేదా జీపీఎస్ ద్వారా కూడా ఆచూకీ గుర్తించడం సాధ్యం కాలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీంతో కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారులు భారత కోస్ట్‌గార్డ్ సహాయాన్ని కోరారు. ప్రస్తుతం కోస్ట్‌గార్డ్ నౌకలు, భారత నౌకాదళానికి చెందిన హెలికాప్టర్లతో పారాదీప్ తీర ప్రాంతంలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కాకినాడ, చెన్నై, ఒడిశా కోస్ట్‌గార్డ్ స్టేషన్లను సమన్వయం చేయడంతో పాటు, సముద్ర సరిహద్దుల దృష్ట్యా బంగ్లాదేశ్, మయన్మార్ కోస్ట్‌గార్డ్‌లను కూడా అప్రమత్తం చేశారు. ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. మెరైన్ పోలీస్, కోస్ట్‌గార్డ్, నేవీ దళాలతో సమన్వయం చేసుకుంటూ గాలింపు చర్యలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. మత్స్యకారులను సురక్షితంగా తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని, కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. మరోవైపు మత్స్యశాఖ, కోస్ట్‌గార్డ్ అధికారులు బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి ధైర్యం చెప్పారు.

ఉత్తరకంచిలో వైసీపీ సర్పంచ్ అభ్యర్థి బంగారు ప్రసాద్ ఇంటింటా ప్రచారం

యువకుడికి ఒక్క అవకాశం ఇవ్వండి..గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆశీస్సులతో సర్పంచ్ బరిలో...

గొల్లపల్లి దొరబాబు ఆధ్వర్యంలో 1,3,7 వార్డుల్లో జోరుగా ప్రచారం



ప్రత్తిపాడు, నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో వైసీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బంగారు ప్రసాద్ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆశీస్సులతో ఎన్నికల బరిలో నిలిచిన ఆయన, గ్రామ వైసీపీ నాయకుడు గొల్లపల్లి దొరబాబు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులతో కలిసి 1, 3, 7 వార్డుల్లో అభ్యర్థులు మాడెం శివనాగు, పడాల రాజేష్, పాకా మరియమ్మలతో కలిసి ప్రజలతో మమేకమవుతూ ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బంగారు ప్రసాద్ మాట్లాడుతూ యువకుడికి ఒక్క అవకాశం కల్పిస్తే గ్రామాభివృద్ధికి బాధ్యతతో కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. తనను ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో 1, 3, 7వ వార్డుల అభ్యర్థులు మాడెం శివనాగు, పడాల రాజేష్, పాకా మరియమ్మ, బొడ్డు చిన్నా, శీరం భద్రం, నిమ్మల గిరితో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బంగారు ప్రసాద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు.

వెల్లంపల్లి విశ్వనాధపురం గ్రామాలలో పాలం పిలుస్తుంది



త్రిపురాంతకం నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): త్రిపురాంతకం మండలం లోని వెల్లంపల్లి మరియు విశ్వనాధపురం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది లో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి వరి మరియు మినుము పరిశీలించటం జరిగింది. వరి గింజ పాలు పోసుకునే దశలో ఉంది కనుక రైతులు ముందే సమగ్ర సస్యరక్షణ చర్యలలో భాగంగా ట్రైసైక్లోజోల్ 0.5 గ్రాముల ను లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసి అగ్గి తెగులు నుంచి నుంచి వరి పంటను రక్షించవచ్చని తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఇంకా చేపించుకోని వారు ఉంటే రైతు సేవ కేంద్రం లో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుడిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోగలరని తెలపటం జరిగింది. ఎల్నినో ప్రభావం ఉంది కనుక రబీ పంటలకు ఇన్స్యూరెన్స్ ప్రీమియం కచ్చితంగా కట్టవలసిందిగా తెలియజేశారు. ఇన్స్యూరెన్స్ ప్రీమియం రైతు వాటా రూపాయల్లో మిరపకు -525 ; శనగలు-368 ; మొక్కజొన్నలు, సజ్జలు కు -105 ; మినుములు -102 ; జొన్న -59 ; వరి 215; చెల్లించవలసింది తెలియజేశారు. ఇన్స్యూరెన్స్ ప్రీమియం చెల్లింపు చివరి తేదీ 15-12-2026 అని తెలియజేశారు. రబీ నుంచి సెంట్రల్ గవర్నమెంట్ వారు ఏర్పాటు చేసిన ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ జరుగుతుందని తెలియచేశారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు , జాషువా, రమణా రెడ్డి మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు

యస్టీ కాలనీలో కిరణ్ గౌడ్ హై స్పీడ్ లో దూసుకెళ్తున్న వైసిపి ఇంటింటి ప్రచారం

ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థన.. అభివృద్ధికి ఒక్క అవకాశం ఇవ్వండి



యర్రగొండపాలెం నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో యర్రగొండపాలెంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇందులో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దొంత కిరణ్ గౌడ్ సోమవారం పట్టణంలోని ఇందిరానగర్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కిరణ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ యర్రగొండపాలెం మేజర్ పంచాయతీ అభివృద్ధికి తనకు ఒక్క అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడంతో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇందిరానగర్ వాసులకు విజ్ఞప్తి చేశారు.

అడుగడుగునా ఆప్యాయత.. ఉత్సాహంగా ప్రచారం

చెంచు పాములు కాలనీలో ప్రచారం నిర్వహించిన కిరణ్ గౌడ్‌కు స్థానికులు అడుగడుగునా ప్రేమాభిమానాలతో స్వాగతం పలుకుతూ తమ ఆప్యాయతను చాటుకున్నారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం కొనసాగించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, మాజీ జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, పట్టణ అధ్యక్షుడు కందూరి కాశీ విశ్వనాథ్, సయ్యద్ జబీఉల్లా, కంచర్ల కోటయ్య గౌడ్, కాకుమాను సురేష్, కందూరి గురు, రాంబాబు, చెన్నకేశవులు తదితరులతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బనగానపల్లె పట్టణ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలను బహిష్కరించిన వైఎస్సార్సీపీ



నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): బనగానపల్లె పట్టణ వైఎస్సార్సీపీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. కూటమి ప్రభుత్వం,అధికారుల మీద ఫైర్ అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. బనగానపల్లె పట్టణ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలను బహిష్కరించిన వైఎస్సార్సీపీ బలపరిచిన వార్డు మెంబర్లు.... మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రాజకీయంగా ఎదుర్కొనలేకే అధికారులు,పోలీసుల తో కలిసి కూటమి నాయకులు. కేవలం మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి భార్య కోసం నిబంధనలు తిలోదకాలు ఇచ్చి జనరల్ రిజర్వేషన్ కేటాయింపు చేసిన మండల అభివృద్ధి అధికారి,గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి. మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి కనుసన్నల్లో విధులు నిర్వహించిన రిటర్నింగ్ అధికారి,పోలీసులు.... వైఎస్సార్సీపీ బలపరిచిన అభ్యర్థి అబ్దుల్ ఫైజ్ నామినేషన్ తిరస్కరణకు పాల్పడ్డ అధికారులు,పోలీస్ లు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.... 20 వార్డు లలో 9 వైఎస్సార్సీపీ వార్డు మెంబర్లు కూడా తమకు వద్దు అని ఎన్నికల బహిష్కరణ..... అబ్దుల్ ఫైజ్ తమ స్థాయి కాదు అంటున్న మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి కి సవాల్ విసిరిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ... నీ స్థాయి అబ్దుల్ ఫైజ్ కి కాకుంటే మరి ఎన్నికలకు ఎందుకు భయపడుతున్నావు.... మంత్రిగా ఉండి నీ భార్య కు సర్పంచ్ పదవా.....బనగానపల్లె పట్టణంలో బడుగు బలహీన వర్గాల వారికి సర్పంచ్ పదవి ఇవ్వొచ్చు కదా మంత్రి బిసి.....మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి కి ఎందుకు పోలీస్ లు అత్యుత్సాహం చూపిస్తున్నారు.....కూటమి ప్రభుత్వంలో పోలీస్ లు కూడా చేరారు...నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రతి అధికారి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.....బనగానపల్లె పట్టణ సర్పంచ్,వార్డు మెంబెర్స్ పదవులు టీడీపీ కి భిక్ష వేస్తున్నాము తీసుకో మంత్రి బిసి.....

జగ్గంపేట శివారు సీతానగరంలో దూసుకుపోతున్న మంచం గుర్తు ఎన్నికలప్రచారం

పాండ్రంగి సురేఖ రాంబాబుకు బ్రహ్మరథం పడుతున్న ఓటర్లు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, నవంబర్ 24 : జగ్గంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ బలపరిచిన అభ్యర్థి పాండ్రంగి సురేఖ రాంబాబు జగ్గంపేట శివారు సీతానగరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మంచం గుర్తుపై తమ అమూల్యమైన పవిత్రమైన ఓటు వేసి గెలిపించాలని, 18 వ వార్డు సభ్యురాలు ముత్యాల వరలక్ష్మికి గౌను గుర్తుపైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఓటర్లు కూడా ఎక్కడికక్కడ సురేఖ రాంబాబుకు మద్దతు పలుకుతూ పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అధికార పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకుంటే రాబోయే కాలంలో గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మరిన్ని నిధులు తెచ్చి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తారని సర్పంచ్ అభ్యర్థి సురేఖ రాంబాబు ఓటర్లకు తెలియజేశారు.గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి అభివృద్ధి చేరేలా కృషి చేస్తానని సురేఖ రాంబాబు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జీను మణిబాబు, సీనియర్ టిడిపి నాయకులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎంపీటీసీ సభ్యులు కోడూరి సత్యనారాయణ, ముత్యాల సత్యనారాయణ, తాతినేని నాగేశ్వరరావు, కాకర్ల కృష్ణాజి, పిండి రెడ్డమ్మ, గూడపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాట్రావులపల్లిలో ఏకగ్రీవ విజయం

సర్పంచ్ గా ఎర్రజర్ల లీలావతి, ఉప సర్పంచ్ గా ముసిరెడ్డి నాగేశ్వరరావు, 16 వార్డు సభ్యులు ఏకగ్రీవం

సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.



కాకినాడ జిల్లా, జగ్గంపేట, నవంబర్ 24 : జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ సర్పంచ్ గా ఎర్రజర్ల లీలావతి, ఉప సర్పంచ్ గా ముసిరెడ్డి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 16 వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సాయంత్రం రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సర్పంచ్ కి, ఉప సర్పంచ్ కి ఆశీస్సులు అందించి గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలతో మమేకమైన గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు చేసిన సేవకు ఈరోజు ఏకగ్రీవ ఎన్నికే గుర్తింపుగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై చూపిన నమ్మకాన్ని, ఆదరణను వమ్ము చేయమని, కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ప్రతి వార్డులో సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, బిక్కిన బాబి, రాయుడు శివప్రసాద్ కాట్రావులపల్లి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుర్రంపాలెం, జె కొత్తూరు సర్పంచ్ లు ఏకగ్రీవ ఎన్నిక

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి ఆశీస్సులు తీసుకున్న నూతన సర్పంచ్‌లు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, నవంబర్ 24 : గుర్రంపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోండ్రు వెంకయ్యమ్మ, ఉప సర్పంచ్ గా పడాల బాలాజీ, జె కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా నకిరేడ్డి సూర్యవతి, ఉప సర్పంచ్ గా చల్లా లక్ష్మణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ధ్రువపత్రాలతో నూతన సర్పంచ్ లు జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామంలో అందరినీ కలుపుకుని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రజలు తమ గ్రామ పంచాయతీలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా పరిష్కరించడమే కాకుండా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో రాబోయే రోజులలో గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు దాట్ల సూరిబాబు రాజు, పోండ్రు బాలనాగు, చింతల కన్నారావు, త్రిపర్ణ శేఖర్, చల్లా శ్రీనివాస్ కృష్ణ, మాజీ సర్పంచ్ కేసు బోయిన లోవరాజు, అధిక సంఖ్యలో కొత్తూరు, గుర్రంపాలెం తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

చీరల బాటపై రెడ్డి అమర్నాథ్ చౌదరికు జన నీరాజనం

పెద్దిపాలెం పంచాయతీ కిత్తమూరిపేటలో పూల వర్షం!

మహిళల హారతులు.. జన సందోహం నడుమ కూటమి సర్పంచ్ అభ్యర్థి ప్రచారం..

ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆశీస్సులతో పెద్దిపాలెం సర్పంచ్ బరిలో రెడ్డి అమర్నాథ్ చౌదరి..





ప్రత్తిపాడు, నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): చీరలు పరిచి ఆహ్వానం.. పూల వర్షంతో జన నీరాజనం.. మహిళల హారతులతో అపూర్వ స్వాగతం.. పెద్దిపాలెం పంచాయతీ కిత్తమూరిపేటలో కూటమి సర్పంచ్ అభ్యర్థి రెడ్డి అమర్నాథ్ చౌదరి ఎన్నికల ప్రచారం సందడిగా సాగింది. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆశీస్సులతో ఎన్నికల బరిలో నిలిచిన అమర్నాథ్ చౌదరికి స్థానిక మహిళలు, గ్రామ ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. చీరలు పరిచి వాటిపై నడిపిస్తూ, పూల వర్షం కురిపిస్తూ, హారతులతో నీరాజనాలు అందించడంతో ప్రచార ప్రాంతమంతా కోలాహలంగా మారింది. జన సందోహం నడుమ సాగిన ఈ ప్రచారంలో మహిళలు, కూటమి శ్రేణుల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ మద్దతు కోరిన రెడ్డి అమర్నాథ్ చౌదరి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారం, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల స్ఫూర్తితో పెద్దిపాలెం పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులను సైతం వెచ్చించి అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేసుకుంటానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ కుండల అప్పారావు, గుణ్ణం రాజబాబు, వీరవేణి దంపతులు, కూటమి నాయకులు రీసు సత్తిబాబు, రాళ్ల సీతారాం, లొండ వెంకటేష్, దేవర రాజబాబు, కోరుకొండ శ్రీను, మేడిబాల కృష్ణ, ముమ్మన విష్ణు, కొండపల్లి ప్రసాద్, పంచదార్ల నాగు, కొనుబోయిన రాంబాబు, గొంప రామకృష్ణ, దేపా రమణ, గైపురి శ్రీను, గొర్ల ఏసుబాబు, మేకా చంటిబాబు, బాతు నాగేశ్వరరావు, పితాని చంటి, విత్తనాల నాగేశ్వరరావు, లొండ నాని పండు, దేవర కన్నా, దేవర సురేష్, బొంతు జడ్జి, ఈగల ఆంజనేయులు, బుద్దాల పెంటయ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుల్లలచెరువు పట్టణ/మేజర్ పంచాయతీలో ప్రజాసేవలో ..

అహర్నిశలు శ్రమిస్తున్న పయ్యావుల ప్రసాద్,

పుల్లలచెరువు ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ.. ఆపన్నహస్తం అందిస్తున్న నాయకులు

పుల్లల చెరువు నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు పంచాయతీలో మాజీ మండల అధ్యక్షుడిగా ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ, నిత్యం ప్రజల మధ్య ఉంటూ అహర్నిశలు కృషి చేస్తున్న పయ్యావుల ప్రసాద్ స్థానికంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. రాజకీయాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ మేమున్నామంటూ భరోసానిస్తూ, ఆపన్నహస్తం అందించడంలో వీరు ముందుంటున్నారు. పుల్లలచెరువు పంచాయతీ అభివృద్ధితో పాటు, స్థానిక ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం పయ్యావుల ప్రసాద్, కృష్ణవేణి నిరంతరం శ్రమిస్తున్నారు. పంచాయతీ పరిధిలోని ఏ వార్డులో ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే స్పందించి, అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి ప్రాథమిక అవసరాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

పేదలకు అండగా.. ఆపదలో ఆప్తులుగా

కేవలం రాజకీయ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పయ్యావుల ప్రసాద్ తమదైన ముద్ర వేస్తున్నారు. అనారోగ్యంతో బాధపడే పేదలకు ఆర్థిక సహాయం అందించడం, ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం, వివిధ సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమవంతు సహకారం అందించడం ద్వారా పుల్లలచెరువు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ముఖ్యంగా మహిళల సమస్యలపై పయ్యావుల కృష్ణవేణి ప్రత్యేక చొరవ చూపుతూ, వారికి అండగా నిలుస్తున్నారు. రాత్రింబవళ్లు తేడా లేకుండా ఎప్పుడు ఎవరు పిలిచినా అందుబాటులో ఉంటూ, నిస్వార్థ సేవాభావంతో ముందుకు సాగుతున్న పయ్యావుల ప్రసాద్, కృషిని పుల్లలచెరువు గ్రామ పెద్దలు, యువత మరియు స్థానిక ప్రజలు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజాసేవలో మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తున్నారు.

సర్పంచ్ గా "అరిమెల రాజు"ను ఆశీర్వదించండి

రత్నంపేటలో బిజెపి అభ్యర్థి ముమ్మర ప్రచారం

బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు "సంపరి శివకుమార్"



కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): కొయ్యూరు మండలం రత్నంపేట పంచాయతీలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అరిమెల రాజు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ పాల్గొని ప్రచారం నిర్వహించారు. పంచాయతీ పరిధి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి బిజెపి బలపరిచిన అభ్యర్థి అరిమెల రాజుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతోపాటు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించారు. పంచాయతీలోని సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేసే రాజును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి రాజుతోపాటు 8 వార్డుల అభ్యర్థులు అధిక సంఖ్యలో గ్రామ యువత మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపే రాజ్యాంగ దినోత్సవం

రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కు అగ్నిపరీక్ష

వేదనల మధ్య వెలిగిన వెలుగు

2 ఏళ్ల 11 నెలల 18 రోజుల మేధోమథనం

ఏడుగురు సభ్యుల కమిటీలో అంబేద్కర్ ఒంటరి పోరాటం

రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసేవారు మంచివారు కాకపోతే అది చెడుగా మారుతుంది

రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన ఆర్ఎస్ఎస్ కమ్యూనిస్టులు

వ్యతిరేకతలు, సంతకాల ప్రచారంలోని వాస్తవాలపై ప్రత్యేక కథనం







నవంబర్ 26 భారత ప్రజాస్వామ్య చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. వందల ఏళ్ల బానిసత్వాన్ని ఛేదించుకుని స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న భారతదేశానికి భిన్న మతాలు, కులాలు, భాషలు, ప్రాంతాల ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించే జీవన గీత అందిన రోజు. అయితే, నేడు మనం అనుభవిస్తున్న ఈ హక్కులు, స్వేచ్ఛ వెనుక రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అలుపెరగని శ్రమ, అంతులేని వేదన, తీవ్ర అనారోగ్యం, రాజకీయ-సామాజిక ఒత్తిళ్ల చరిత్ర దాగి ఉంది. మరోవైపు, ఈ రాజ్యాంగం ఆవిర్భవించిన తొలినాళ్లలోనే దీనిని వ్యతిరేకించిన శక్తులు, వాటి డిమాండ్ల వెనుక ఉన్న చారిత్రక కోణాలను, అలాగే రాజ్యాంగ రూపకల్పన, సంతకాలపై జరుగుతున్న ప్రచారంలోని వాస్తవాలను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కాలాన్ని జయించిన మేధోమథనం కీలక గణాంకాలు

భారత రాజ్యాంగ రచన అనేది ప్రపంచ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన, లోతైన ప్రజాస్వామ్య ప్రక్రియ. 1946 డిసెంబర్ 9న రాజ్యాంగ పరిషత్ తొలిసారి సమావేశమైంది. అప్పటి నుంచి 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించే వరకు మొత్తం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది.

సమావేశాల పరంపర..

ఈ కాలంలో రాజ్యాంగ పరిషత్ మొత్తం 11 సెషన్లలో (సమావేశాలు) 165 రోజుల పాటు సుదీర్ఘంగా చర్చలు జరిపింది. ఇందులో కేవలం ముసాయిదా రాజ్యాంగంలోని ప్రతి అక్షరాన్ని వడపోయడానికే 114 రోజులు కేటాయించారు.

సవరణల సునామీ..

ముసాయిదాపై దేశవ్యాప్తంగా ప్రజల నుంచి, సభ్యుల నుంచి మొత్తం 7,635 సవరణలు ప్రతిపాదించబడ్డాయి. వీటిలో 2,473 సవరణలను సభలో ప్రవేశపెట్టి, లోతుగా చర్చించి ఓటింగ్ నిర్వహించారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రంథం మన రాజ్యాంగం. తొలుత 395 ఆర్టికల్స్, 22 భాగాలు, 8 షెడ్యూల్స్‌తో ఆవిర్భవించిన మన రాజ్యాంగం, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా చరిత్ర సృష్టించింది.

ఏడుగురు సభ్యుల కమిటీ అంబేద్కర్ భుజాలపైనే మొత్తం భారం..

రాజ్యాంగ ముసాయిదాను సిద్ధం చేసేందుకు 1947 ఆగస్టు 29న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఏడుగురు సభ్యులతో డ్రాఫ్టింగ్ కమిటీ ఏర్పాటైంది. ఇందులో ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, కె.ఎం. మున్షీ, సయ్యద్ మహమ్మద్ సాదుల్లా, బీఎల్ మిట్టర్, డీపీ ఖైతాన్ సభ్యులుగా ఉన్నారు. అయితే, కమిటీ పని ప్రారంభమైన కొద్దిరోజులకే అనూహ్య పరిస్థితులు ఎదురయ్యాయి.

మరణం, రాజీనామా..

కమిటీ సభ్యుల్లో ఒకరైన డీపీ ఖైతాన్ 1948లో ఆకస్మికంగా మరణించారు. ఆయన స్థానంలో టీటీ కృష్ణమాచారిని నియమించారు. మరో సభ్యుడు బీఎల్ మిట్టర్ తీవ్ర అనారోగ్యం కారణంగా కమిటీకి రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో ఎన్. మాధవ రావు వచ్చారు.విదేశీ పర్యటనలు, అనారోగ్యం, ఇతర బాధ్యతలు మిగిలిన సభ్యుల్లో అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఢిల్లీకి రాలేని పరిస్థితుల్లో ఉండేవారు. కె.ఎం. మున్షీ, గోపాలస్వామి అయ్యంగార్ వంటి వారు హైదరాబాద్ విలీనం, కశ్మీర్ సమస్య వంటి అత్యవసర ప్రభుత్వ బాధ్యతల్లో నిమగ్నమయ్యారు. మరికొందరు విదేశీ పర్యటనలు, వ్యక్తిగత పనుల వల్ల సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరుకాలేకపోయారు. ఫలితంగా, ముసాయిదా రచన, చట్టపరమైన నిబంధనల కూర్పు, సభలో సభ్యులు అడిగే వేలాది ప్రశ్నలకు సమాధానాలు చెప్పే పూర్తి బాధ్యత డాక్టర్ అంబేద్కర్ ఒక్కరిపైనే పడింది. ఈ విషయాన్ని స్వయంగా కమిటీ సభ్యుడు టీటీ కృష్ణమాచారి రాజ్యాంగ పరిషత్ వేదికగా అంగీకరిస్తూ, కమిటీలో ఏడుగురు ఉన్నప్పటికీ, వివిధ కారణాల వల్ల మిగతా వారి సహకారం పూర్తిస్థాయిలో అందక, రాజ్యాంగ రచన భారమంతా అంబేద్కర్ ఒక్కరే మోయాల్సి వచ్చింది అని చారిత్రక ప్రకటన చేశారు.

శారీరక వేదన మానసిక సంఘర్షణ అంబేద్కర్ ఎదుర్కొన్న అగ్నిపరీక్ష..

సుమారు 60కి పైగా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, భారతీయ సమాజానికి తగ్గట్టుగా రాజ్యాంగాన్ని మలిచే క్రమంలో అంబేద్కర్ వ్యక్తిగతంగా ఎన్నో బాధలు, వేదనలు అనుభవించారు. నిద్రలేని రాత్రులు, తీవ్ర అనారోగ్యం, రోజుకు 18 గంటల పాటు ఏకధాటిగా పనిచేయడం వల్ల ఆయనకు తీవ్రమైన నిద్రలేమి ఏర్పడింది. అప్పటికే ఉన్న మధుమేహం (డయాబెటిస్) తీవ్రమై, కాళ్లలో భరించలేని నొప్పులు (న్యూరోపతి), కంటి చూపు మందగించడం వంటి సమస్యలు చుట్టుముట్టాయి. నొప్పులు తగ్గడానికి కాళ్లకు దిండ్లు పెట్టుకుని, మందులు వేసుకుంటూనే రాత్రంతా మేల్కొని ముసాయిదా రాసేవారు.

సంప్రదాయవాదుల వ్యతిరేకత..

ఒకవైపు అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, మహిళలకు సమాన ఆస్తి హక్కులు (హిందూ కోడ్ బిల్లు ద్వారా) కల్పించాలని ఆయన పోరాడుతుంటే, సభ లోపల, బయట ఉన్న సంప్రదాయవాదుల నుంచి తీవ్ర వ్యతిరేకత, విమర్శలు ఎదురయ్యాయి. భవిష్యత్తుపై ఆందోళన ఏర్పడింది. తాను ఇంత కష్టపడి రూపొందించిన రాజ్యాంగాన్ని భవిష్యత్ పాలకులు ఏ విధంగా అమలు చేస్తారోనన్న ఆవేదన ఆయన్ను తొలిచివేసింది. అందుకే 1949 నవంబర్ 25న చేసిన చారిత్రక ప్రసంగంలో రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దానిని అమలు చేసేవారు మంచివారు కాకపోతే అది చెడుగా మారుతుంది అని హెచ్చరించారు.

'అంబేద్కర్ రాయలేదు అందరి

సంతకాలున్నాయిప్రచారంలోని వాస్తవాలేమిటి?..

రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్రను తక్కువ చేసి చూపేలా, ఆయన ఒక్కరే రాజ్యాంగాన్ని తయారు చేయలేదని, సభలోని సభ్యులందరూ కలిసి చేశారని, ప్రతిపాదన,ముసాయిదాపై అందరి సంతకాలు ఉంటాయన్న కోణంలో కొందరు చేస్తున్న ప్రచారం వెనుక ఉన్న చారిత్రక వాస్తవాలను విశ్లేషిస్తే స్పష్టమైన చిత్రం కనిపిస్తుంది.

ముసాయిదా రూపకల్పన సభ ఆమోదం..

రాజ్యాంగం రాయడం అంటే ఒక సాధారణ బిల్లులా అందరూ కలిసి పెన్నులు పట్టుకుని పేజీలు పేజీలు రాసిన ప్రక్రియ కాదు. రాజ్యాంగ సలహాదారు బీఎన్ రావు ప్రాథమిక నోట్లను ఆధారంగా చేసుకుని, ముసాయిదా కమిటీ చైర్మన్ హోదాలో నిబంధనలను రూపొందించడం, సవరణలను పొందుపరచడం, చట్టపరమైన నిబంధనలను రూపొందించడంలో అంబేద్కర్ శ్రమ అసాధారణమైనది. అందుకే ఆయన్ను రాజ్యాంగ ప్రధాన శిల్పిగా (చీఫ్ ఆర్చిటెక్ట్ అఫ్ ది కన్స్టిట్యూషన్) పిలుస్తారు.

సంతకాల వెనుక అసలు అర్థం..

రాజ్యాంగ పరిషత్‌లో చర్చలు ముగిసి, 1950 జనవరి 24న తుది రాజ్యాంగ ప్రతిని ఆమోదించే సమయంలో హాజరైన సభ్యులు ఆ పత్రంపై సంతకాలు చేశారు. ఆ సంతకాలు రాజ్యాంగంలోని ప్రతి నిబంధనను వారంతా కలిసి రచించారనడానికి నిదర్శనం కాదు. అవి ఆమోదించిన రాజ్యాంగ ప్రతికి తమ సమ్మతిని, ఆమోదాన్ని తెలపడానికి చేసిన సంతకాలు మాత్రమే.అధికారిక ప్రక్రియను తప్పుగా అన్వయించడం కొందరు చేశారు. ముసాయిదాను సభలో ప్రవేశపెట్టినప్పుడు లేదా చర్చల సమయంలో జరిగే పార్లమెంటరీ,పరిషత్ ప్రక్రియలను, సభ్యుల సంతకాలను కలిపి రాజ్యాంగాన్ని అంబేద్కర్ తయారు చేయలేదు, అందరూ కలిసి తయారు చేశారు అని చెప్పడం చారిత్రక వాస్తవాలను, కమిటీ పనితీరును వక్రీకరించడమే అవుతుందని చరిత్రకారులు, రాజ్యాంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

రాజ్యాంగాన్ని నడిపించే 5 కీలక ప్రాథమిక సూత్రాలు..

భారత రాజ్యాంగం కేవలం పరిపాలనా నియమాల పుస్తకం కాదు. అది కొన్ని బలమైన తాత్విక, ప్రాథమిక సూత్రాలపై నిర్మితమైంది. సార్వభౌమాధికారం భారతదేశం అంతర్గతంగా, బాహ్యంగా పూర్తి స్వతంత్ర దేశం. మన విదేశాంగ విధానం గానీ, అంతర్గత చట్టాలు గానీ ఏ ఇతర దేశం లేదా అగ్రరాజ్యాల ఒత్తిడికి లోబడవు. దేశంలో అంతిమ అధికారం ప్రజల చేతుల్లోనే ఉంటుంది. లౌకికవాదం రాజ్యానికి ప్రత్యేకంగా ఏ మతమూ ఉండదు. అన్ని మతాలను సమాన దృష్టితో చూడటం, పౌరులందరికీ తమకు నచ్చిన మతాన్ని ఆచరించే, ప్రచారం చేసుకునే పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం దీని సారాంశం. మతపరమైన వివక్ష లేని సమాజ నిర్మాణమే దీని లక్ష్యం.సామ్యవాద, సంక్షేమ దృక్పథం.దేశ సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా, పేద-ధనిక వ్యత్యాసాలను తగ్గించి, సామాన్యులకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించే సంక్షేమ రాజ్య స్థాపన ఈ సూత్రం వెనుక ఉంది. ప్రాథమిక హక్కులు,న్యాయ సమీక్ష. పౌరులకు జీవించే హక్కు, సమానత్వపు హక్కు, భావ ప్రకటనా స్వేచ్ఛ వంటివి కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వాలు వాటిని ఉల్లంఘిస్తే నేరుగా సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించి రక్షణ పొందే అధికారాన్ని రాజ్యాంగం కల్పించింది.సామాజిక న్యాయం, సమానత్వం. శతాబ్దాలుగా కుల వివక్షకు, అంటరానితనానికి గురైన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ప్రత్యేక అవకాశాలు (రిజర్వేషన్లు) కల్పించడం ద్వారా సమాజంలో అసమానతలను రూపుమాపడం రాజ్యాంగ మౌలిక లక్ష్యం.

రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన శక్తులు ఏవి? ఎందుకు వ్యతిరేకించాయి?..

భారత రాజ్యాంగం ఆమోదం పొందిన 1949-50 కాలంలో దేశంలోని అతికొద్ది మంది మాత్రం దీనిని ఏకగ్రీవంగా స్వాగతించలేదు. భిన్న సిద్ధాంతాలకు చెందిన పలు సంస్థలు, రాజకీయ పక్షాలు వేర్వేరు కారణాలతో ఈ రాజ్యాంగాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ఎందుకు వ్యతిరేకించాయి?.ఈ రాజ్యాంగంలో భారతీయత లేదని, ఇది పూర్తిగా పాశ్చాత్య (బ్రిటిష్, అమెరికన్) రాజ్యాంగాల నకలు అని ఆనాటి హిందూత్వ సంస్థలు విమర్శించాయి. 1949 నవంబర్ 30న ఆరెస్సెస్ అధికార పత్రిక ఆర్గనైజర్ సంపాదకీయంలో ఈ రాజ్యాంగంలో ప్రాచీన భారతదేశపు విశిష్ట రాజ్యాంగ వికాసం గురించి ఎక్కడా ప్రస్తావన లేదు అని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

ఏం కావాలని డిమాండ్ చేశాయి..

పాశ్చాత్య ప్రజాస్వామ్య సూత్రాలకు బదులుగా ప్రాచీన భారతీయ ధర్మశాస్త్రాలు, ముఖ్యంగా 'మనుస్మృతి' ఆధారంగా రాజ్యాంగం ఉండాలని, భారత్‌ను 'హిందూ రాష్ట్రం'గా ప్రకటించాలని ఆనాటి హిందూ మహాసభ నాయకులు, సంప్రదాయవా దులు డిమాండ్ చేశారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (బ్రూ×)

ఎందుకు వ్యతిరేకించింది?..

ఆనాటి కమ్యూనిస్టులు ఈ రాజ్యాంగాన్ని భూస్వాములు, పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడే పత్రం గా అభివర్ణించారు. కార్మికులకు, కర్షకులకు నిజమైన అధికారం దక్కలేదని, ఇది బ్రిటిష్ వలసవాద చట్టాల (1935 చట్టం) కొనసాగింపు మాత్రమేనని విమర్శించారు. రాజ్యాంగ పరిషత్ ప్రజాస్వామ్యబద్ధంగా (సార్వత్రిక ఓటు హక్కు ద్వారా) ఎన్నిక కాలేదని వాదించారు. సోవియట్ యూనియన్ తరహాలో శ్రామిక వర్గ నియంతృత్వంతో కూడిన సోషలిస్ట్ రాజ్యాంగం కావాలని, భూసంస్కరణలు, పరిశ్రమల జాతీయీకరణకు పూర్తి హామీ ఇచ్చే వ్యవస్థ ఉండాలని కమ్యూనిస్టులు డిమాండ్ చేశారు.సోషలిస్టులు, గాంధేయవాదులైన జయప్రకాశ్ నారాయణ్ వంటి సోషలిస్టులు, కొందరు గాంధేయవాదులు ఈ రాజ్యాంగం అతిగా కేంద్రీకృతమై ఉందని (అధికారాలన్నీ కేంద్రం చేతిలో ఉన్నాయని) విమర్శించారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఆధారంగా అధికార వికేంద్రీకరణ జరగాలని, గ్రామ పంచాయతీలకే పూర్తి అధికారాలు ఉండేలా రాజ్యాంగం ఉండాలని వారు కోరుకున్నారు.సంస్థానాధీశులు, జమీందారులు ఆస్తి హక్కుపై పరిమితులు విధించడం, జమీందారీ వ్యవస్థ రద్దుకు రాజ్యాంగం మార్గం సుగమం చేయడంతో దేశంలోని భూస్వాములు, మాజీ సంస్థానాధీశులు దీనిని వ్యతిరేకించారు. తమ ప్రత్యేక హక్కులు, భరణాలు (ప్రివీ పర్సులు) కొనసాగేలా రాజ్యాంగం ఉండాలని డిమాండ్ చేశారు. ముసాయిదా కమిటీ, ఏడుగురు సభ్యుల చరిత్ర డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చైర్మన్ (రాజ్యాంగ ప్రధాన శిల్పి). ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ సభ్యుడు (కశ్మీర్ వ్యవహారాల్లో కీలక పాత్ర). అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ సభ్యుడు (న్యాయ నిపుణుడు, అనారోగ్యంతో ఇబ్బంది పడ్డారు). కె.ఎం. మున్షీ, సభ్యుడు (హైదరాబాద్ విలీన వ్యవహారాల్లో నిమగ్నమయ్యారు). సయ్యద్ మహమ్మద్ సాదుల్లా, సభ్యుడు (ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధి). బీఎల్ మిట్టర్ సభ్యుడు (అనారోగ్యంతో రాజీనామా, ఆ స్థానంలో ఎన్. మాధవ రావు వచ్చారు). డీపీ ఖైతాన్ సభ్యుడు, (1948లో మరణం. ఆ స్థానంలో టీటీ కృష్ణమాచారి వచ్చారు.

నేటి తరానికి సందేశం

ఎన్ని విమర్శలు, వ్యతిరేకతలు ఎదురైనా, 77 ఏళ్లుగా భారతదేశం అఖండంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిలబడిందంటే దానికి కారణం మన రాజ్యాంగం కల్పించిన బలమైన పునాదులే. రాజ్యాంగ దినోత్సవం అంటే కేవలం ఉత్సవం కాదు. కుల, మత విద్వేషాలకు అతీతంగా పౌరులందరూ తమ హక్కులను కాపాడుకుంటూనే, బాధ్యతలను నిర్వర్తించాలని గుర్తుచేసే ఒక సంకల్ప దినం.

కొండమల్లేపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆలయంలో కిక్కిరిసిన భక్తులు

మహిళలు కార్తీక దీపారాధన తో పూజలు



కొండమల్లేపల్లి నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో గల శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివలింగాభిషేకన మహిళలు పాలు, పండ్లు, పెరుగు, తేనె, నెయ్యితో పంచామృత అభిషేకాలు నిర్వహించుటలో భక్తులు బారులు తిరిగి శివనామ స్మరణతో ఆలయం మారు మోగినది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీక పూజలు చేయుటలో భక్తులు మహిళలు తెల్లవారుజాము నుండే శివనామస్మరణతో ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయంలో జమ్మి చెట్టు పూజ, ఆగి చెట్టు పూజ, జువ్వి చెట్టు పూజ, బిల్వ పత్ర చెట్టుకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించి అయ్యవారు పూజా కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ప్రత్యేక చర్యలు, సౌకర్యాలు కల్పించి ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

భక్తిశ్రద్ధలతో ఉసిరి వనభోజనాలు

సెంటినరీ కాలనీలో ఘనంగా

సామూహిక సత్యనారాయణ స్వామి

వ్రతాలు

రెండు వేల మందికి పైగా భక్తుల హాజరు

వైభవంగా అన్నప్రసాద వితరణ

రామగిరి నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయం--శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం ప్రాంగణంలో ఉసిరి వనభోజనాలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సుమారు రెండు వేల మందికి పైగా భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాసంలో ఉసిరి వృక్షం కింద వనభోజనాలు నిర్వహించడం హిందూ సంప్రదాయంలో విశేష ప్రాధాన్యత కలిగిన ఆచారం. ఉసిరి వృక్షాన్ని శ్రీమహావిష్ణువు స్వరూపంగా భావించి పూజించడం వల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నేపథ్యంలో ఉసిరి వనంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఆలయ పూజారి గోవర్ధనగిరి వేణు మనోహరాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణలు, సంప్రదాయబద్ధమైన పూజా కార్యక్రమాల మధ్య సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేపట్టారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ-3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ రావు, ఏఎల్‌పీ జనరల్ మేనేజర్ కోలిపాక నాగేశ్వరరావు, సెక్యూరిటీ ఆఫీసర్ కోలా శ్రీనివాస్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఆర్జీ 3 ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.ఆర్.సి. రెడ్డి, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొనడంతో కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిపారవశ్యంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనశీ రామచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గంట వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ముప్పిడి రవీందర్, వైస్ ప్రెసిడెంట్ కాటన్ సత్యం, కొరకొప్పుల తులసిరాం, డీసీసీ కార్యదర్శి ఎల్లె రామూర్తి, మాజీ ఎంపీటీసీ, కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ ముస్త్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూరారం ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

కుత్బుల్లాపూర్ నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సూరారం ప్రాంతంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్తీక మాస విశేష పూజల నేపథ్యంలో ఉదయం 5.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 10.00 గంటల నుండి భక్తులచే సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. సూరారం పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు దంపతులు, భక్తులు కుటుంబసమేతంగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద భక్తులు ప్రసాదాలు, పండ్లు, కొబ్బరికాయలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం లక్ష వత్తుల దీపారాధన, పల్లకిసేవ మరియు జ్వాలాతోరణం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, శ్రమ శక్తి అవార్డ్ గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆస్థాన పండితులు వేద రత్న కాశీ పండిత్ ఆర్.పరశురాం శర్మ, ప్రధాన అర్చకులు పి.రవి సుధాకర్ శర్మ వేదమంత్రాలతో పూజా క్రతువును నిర్వహించారు.

అమ్రాబాద్ పరిసరాల్లో కాకతీయ వారసత్వాన్ని కాపాడుకోవాలి

పురావస్తు పరిశోధకుడు డా. ఈమని శివనాగిరెడ్డి



హైదరాబాద్ నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్--పదర మండలాల్లోని కాకతీయుల కాలపు వారసత్వాన్ని కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో, డా. ఈమని శివనాగిరెడ్డి అన్నారు. ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో భాగంగా ఆయన మంగళవారం నాడు, అమ్రాబాద్, ఉడుమిల్ల పరిసరాల్లో పర్యటించారు. అమ్రాబాదు శివాలయంలో కాకతీయుల కాలపు అత్యంత కళాత్మకమైన నంది విగ్రహం, ఆలయం వెనుక, ప్రాకారంగోడ పక్కనే మట్టిలో కూరుకు పోయిందని తలభాగంలో భిన్నమైన, నునుపైన నల్లశానపు రాతి నంది వంటి పైఆభరణాలు ఆకర్షణీయంగా ఉన్నాయని, ఆ విగ్రహాన్ని పీఠంపై నిలబెట్టాలని, ఆలయపాలక వర్గానికి విజ్ఞప్తి చేశారు. అలాగే, స్థానిక రామాలయంలో పంచముఖ శివుని తలభాగం మాత్రమే మిగిలి ఉందని, సా.శ.13వ శతాబ్దికి చెందిన ఈ శిల్పంలో వరుసగా నాలుగువైపులా నాలుగు తలలు, ప్రధాన తలపై ఐదోతల, అన్ని తలలపై జటామకుటాలు, ముఖంపై మూడోకన్ను ఆవిగ్రహం శివునిదేనని తెలియజేస్తుందని, ఆ తలలు సద్యోజాత, ఈశాన, తత్పురుష, అఘోర, వామదేవులను సూచిస్తున్నాయన్నారు. పదర సమీపంలోని ఉడుమీల్ల గ్రామ శివారు అడవిలో గల ఉడుమీశ్వర ఆలయం శిథిలమైందని, అక్కడి శివలింగాలు, నంది, భైరవశిల్పాలు భిన్నమైనాయని, కాకతీయుల కాలపు చారిత్రక ప్రాధాన్యతగల ఈ విగ్రహాలను కాపాడుకోవాలని శివనాగిరెడ్డి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.

కుత్బుల్లాపూర్‌లో డీఎంహెచ్‌ఓ

డా. కె.ఆనంద్ ఆకస్మిక తనిఖీ

మేడ్చల్ మల్కాజిగిరి నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. కె.ఆనంద్ కుత్బుల్లాపూర్ లోని యూపీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూపీహెచ్‌సీలో నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, సంబంధిత రికార్డుల్లోని వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదైన సమాచారంతో సరిపోల్చి ధృవీకరించారు. అనంతరం సబ్-నేషనల్ ఇమ్యునైజేషన్ డే-- పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మాప్-అప్ డే కార్యక్రమాన్ని పరిశీలించారు. కుత్బుల్లాపూర్ లోని గార్డెన్ బస్తీ ప్రాంతంలో చేపట్టిన ఇంటింటి సర్వే ను స్వయంగా పరిశీలించిన డీఎంహెచ్ఓ, సర్వే ద్వారా గుర్తించిన పోలియో టీకా తీసుకోని మిగిలిన చిన్నారులకు ఓరల్ పోలియో వ్యాక్సిన్ చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వేను పూర్తిస్థాయిలో నిర్వహించి, ఒక్క చిన్నారి కూడా టీకాకు దూరం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి డా. కె.ఆనంద్ సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ప్రపంచవ్యాప్తంగా యువతకు క్రీడలపై అవగాహన కల్పించేలా గ్లోబల్ క్విజ్ ప్రారంభం

క్రీడలు, తెలంగాణ పర్యాటకం, సంస్కృతి, వారసత్వం, పెట్టుబడులపై 20 ప్రశ్నలు

తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో క్విజ్ నిర్వహణ -- పాల్గొనే ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్



స్పోర్ట్స్ బ్యూరో నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 నిర్వహణను పురస్కరించుకుని యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు, క్రీడా విజ్ఞానాన్ని విస్తరించి తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో 'ఖేలో ఇండియా గ్లోబల్ క్విజ్'ను ప్రారంభించినట్లు రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ఈ గ్లోబల్ క్విజ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖ) వాణి ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. సోనిబాలా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను కేవలం క్రీడా పోటీలకే పరిమితం చేయకుండా, యువతలో క్రీడా స్ఫూర్తి, విజ్ఞానం, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పర్యాటక ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించే విస్తృత వేదికగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. గ్లోబల్ క్విజ్ ద్వారా దేశ, విదేశాల్లోని యువత తెలంగాణతో అనుసంధానం కావడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.

గ్లోబల్ క్విజ్ ప్రత్యేకతలు..

ఈ క్విజ్‌లో ఒక్కోసారి 20 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. క్రీడలు, తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి, చారిత్రక వారసత్వం, ఇన్వెస్ట్ తెలంగాణ అంశాలకు సంబంధించిన ప్రశ్నలు ఇందులో ఉంటాయి. ఒక్కో వ్యక్తి రోజుకు ఒకసారి చొప్పున గరిష్ఠంగా ఐదుసార్లు క్విజ్‌లో పాల్గొనే అవకాశం కల్పించారు. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి 5,000 మంది ఈ క్విజ్‌ను ఆన్‌లైన్‌లో ప్రయత్నించవచ్చు. ఇప్పటికే భారతదేశం వెలుపల ఉన్న సుమారు రెండు లక్షల మందికి ఈ క్విజ్‌లో పాల్గొనాల్సిందిగా ఈ-మెయిల్స్ ద్వారా ఆహ్వానాలు పంపించారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా, సాంస్కృతిక, పర్యాటక విశిష్టతను పరిచయం చేయడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలవనుంది. పాల్గొనే ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేస్తారు. 20 ప్రశ్నలకు గాను 15కు మించి స్కోర్ సాధించిన వారికి మెరిట్ సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు. ఈ క్విజ్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అందుబాటులో ఉంటుంది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తెలంగాణకు చెందిన క్విజ్ విజేతలకు ప్రత్యేక ఆకర్షణీయమైన బహుమతులు కూడా ప్రకటించనున్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026ను ప్రపంచస్థాయిలో మరింతగా ప్రచారం చేయడంతో పాటు, తెలంగాణ యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ఈ గ్లోబల్ క్విజ్ ఒక వినూత్న కార్యక్రమంగా నిలవనుంది.

అంబయ్య నగర్‌లో అనుమతి లేని వాణిజ్య భవన నిర్మాణం!

చింతల్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల దందా..

ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు!

ఒక్కో అంతస్తుకు రూ.25 వేల ముడుపులా? స్థానికుల సంచలన ఆరోపణలు..

జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించేది ఎప్పుడు?

కుత్బుల్లాపూర్ నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): చింతల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. తాజాగా అంజయ్య నగర్‌లో అనుమతులు లేకుండా వాణిజ్య భవన నిర్మాణం చేపడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. భవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? మంజూరైన అనుమతులకు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ?

చింతల్ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా, పత్రికల్లో వరుస కథనాలు ప్రచురించినా సంబంధిత అధికారుల్లో మాత్రం చలనం కనిపించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఒక్కో అంతస్తుకు రూ.25 వేల ముడుపుల ఆరోపణలు!

అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఒక్కో అంతస్తుకు రూ.25 వేల చొప్పున ముడుపులు చెల్లిస్తే ఎలాంటి చర్యలు ఉండవనే ప్రచారం స్థానికంగా జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారిక నిర్ధారణ లేదు. అయినప్పటికీ ఇంత తీవ్రమైన ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు స్వతంత్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

ఫిర్యాదులు ఫైళ్లకే పరిమితమా?

ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా, మీడియా కథనాల ద్వారా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా నిర్మాణాలు కొనసాగుతుండటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారా? అక్రమాలు గుర్తిస్తే నోటీసులు ఎందుకు జారీ చేయలేదు? నిర్మాణాలను నిలిపివేయడానికి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

పేదలపై ప్రతాపం.. పెద్ద నిర్మాణాలపై మౌనమా?

సామాన్యులు చిన్నపాటి నిర్మాణాలు చేపడితే వెంటనే నోటీసులు, కూల్చివేతల హెచ్చరికలు జారీ చేసే అధికారులు, పెద్ద ఎత్తున వాణిజ్య భవనాలు నిర్మిస్తున్నారనే ఆరోపణలు వచ్చినప్పుడు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాల్సిన అవసరం లేదా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు సూటి ప్రశ్నలు:

1. అంజయ్య నగర్‌లో నిర్మిస్తున్న వాణిజ్య భవనానికి జిహెచ్ఎంసి అనుమతులు ఉన్నాయా?
2. మంజూరైన భవన అనుమతులకు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా?
3. చింతల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
4. ఒక్కో అంతస్తుకు రూ.25 వేల ముడుపుల ఆరోపణలపై విచారణ జరిపిస్తారా?
5. అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటారా?
6. ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోని అధికారుల బాధ్యతను నిర్ధారిస్తారా?

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలి!

జిహెచ్ఎంసి కమిషనర్, సంబంధిత జోనల్ కమిషనర్, విజిలెన్స్ విభాగం తక్షణమే స్పందించి అంజయ్య నగర్‌తో పాటు చింతల్ సర్కిల్ పరిధిలోని అనుమానాస్పద నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. భవన నిర్మాణ అనుమతులు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ముడుపుల ఆరోపణలపై కూడా నిష్పక్షపాత విచారణ జరిపించాలి. అసలు అనుమతులు ఉన్నాయా? అక్రమ నిర్మాణాల వెనుక ఎవరి అండదండలు ఉన్నాయి? ఫిర్యాదులు చేసినా చర్యలు ఎందుకు లేవు? చింతల్ సర్కిల్‌లో కొనసాగుతున్న నిర్మాణాల వ్యవహారంపై జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు మౌనం వీడి ప్రజలకు సమాధానం చెప్పాలి. ప్రజల భద్రతను, ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి నిర్మాణాలు కొనసాగితే బాధ్యత ఎవరిది? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

17 డిఫెన్స్ మద్యం బాటిళ్ల పట్టివేత ఇద్దరి అరెస్ట్



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా క్రైమ్ నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): సైబరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ టీం సీఐ సూర కృష్ణ సిబ్బంది కొంపెల్లి చౌరస్తాలో ఏడు డిఫెన్స్ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. ఏదోలకంటి సాయినాథ్ గౌడ్ (35) అనే వ్యక్తి వద్ద తొలు తగా ఏడు డిఫెన్స్ బాటిల్లను స్వాధీనం చేసుకొని ఈ బాటిల్స్ ఎక్కడి నుంచి తీసుకువచ్చా అని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం విచారించగా చంద్రమోహన్ రెడ్డి (45) అనే వ్యక్తి ఇంటి నుంచి తీసుకు వచ్చినట్లు నిందితుడు తెలపడంతో ఎన్ఫోర్స్మెంట్ టీం చంద్రమోహన్ రెడ్డి ఇంట్లో తనిఖీలు చేయగా మరో 10 బాటిల్లు డిఫెన్స్ మద్యం లభ్యమయ్యాయని సీఐ తెలిపారు. పట్టుకున్న మద్యం బాటిల్స్ లో టీచర్స్, బ్లాక్ అండ్ వైట్, అమృత్ తో పాటు ఇతర రకాల మద్యం బాటిల్ ఉన్నాయి. సాయినాథ్ గౌడు, చంద్రమోహన్ రెరెడ్డి లను అరెస్ట్ చేసి మద్యం బాటిల్లతో పాటు కొంపెల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎన్ఫోర్స్మెంట్ సీఐ సూర కృష్ణ తెలిపారు. మద్యం బాటిల్లను పట్టుకున్న అండ్ ఫోర్స్ మెంట్ టీమ్ ను అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాసరెడ్డి అభినందించారు.

గుర్తు తెలియని ప్రాంతంలో నిల్వ చేసిన 486 కేజీల బెల్లాన్ని స్వాధీనం



సిటీ క్రైమ్ బ్యూరో నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): హైదరాబాద్ నుంచి నాగర్ కర్నూల్ జిల్లా ప్రాంతానికి అక్రమంగా తరలి వెళ్లిన బెల్లాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఒకచోట నిల్వ చేశారనే సమాచారం మేరకు ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం బి సిఐ గణపతి రెడ్డి సిబ్బంది కలిసి వెళ్లి బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. 27 కాటన్ లలో నిల్వ చేసినటువంటి 486 కేజీల బెల్లం తో పాటు ఐదు కేజీల కాలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ గణపతి రెడ్డి తెలిపారు. బెల్లాన్ని తెలకపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ పేర్కొన్నారు. పట్టుకున్నటువంటి బెల్లం విలువ రూ. ఐదు లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు.

ఘనంగా సాయిబాబా నగర్ పాండు బస్తి వ్యవస్థాపకుడు అంతటి పాండు గౌడ్ ప్రథమ వర్ధంతి



కుత్బుల్లాపూర్ నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): సాయిబాబా నగర్ పాండు బస్తి వ్యవస్థాపకుడు అంతటి పాండు గౌడ్ ప్రథమ వర్ధంతి ఘనంగా పాండు బస్తి అసోసియేషన్ సభ్యులు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ సూరారం సాయిబాబా నగర్, పాండు బస్తి వ్యవస్థాపకుడు కీర్తిశేషులు అంతటి పాండు గౌడు సేవలు బస్తీ వాసులు మరువలేరని అన్నారు. పారిశ్రామికవాడలో వలస వచ్చిన కార్మికులకు అండగా నిలబడి వందలాది మందికి తన సొంత డబ్బులతో భూమి కొని ఉచితంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి గూడు నీడ కల్పించిన గొప్ప వ్యక్తి నిస్వార్థపరుడు కీర్తిశేషులు అంతటి పాండు గౌడు అని అన్నారు. సూరారం ప్రాంతంలో గౌడ వృత్తి రక్షణ కోసం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎంపీ ధర్మభిక్షం ను కలిసి ఈత వనాలను రక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు ఎన్ కృష్ణ గౌడ్, చాంద్ పాషా మాట్లాడుతూ జీడిమెట్ల పారి శ్రామిక ప్రాంతంలో కార్మికులకు ఏ కష్టం వచ్చినా ముందు నిలబడే వ్యక్తి అంతటి పండుగౌడు అన్నారు. కార్మికుల కోసం నిరంతరం సేవలు అందించారని తన పేరు మీద పాండు బస్తి స్థాపించి పట్టాలు ఇప్పించి పేదల కోసం ఆదర్శంగా పనిచేసిన కీర్తిశేషులు అంతటి పాండు సేవలు మరువలే0 అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక నాయకుడు చాంద్ పాషా, శ్రీధర్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు దినేష్ గౌడ్, భార్య యశోద, కోడలు నందిని, కుటుంబ సభ్యులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను కాపాడాలి సిపిఐ, జనసేన నాయకుల పిలుపు



కుత్బుల్లాపూర్ నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): కార్తీక పౌర్ణమి పేరిట జగద్గిరిగుట్టలో జరుగుతున్న కార్యక్రమాలల్లో పాల్గొన్న ప్రజలకు, జగద్గిరిగుట్ట ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ మెట్ల మార్గం ద్వారా దేవాలయానికి చేరి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జనసేన నాయకులు సతీష్ లు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి భూములను కాపాడటం కోసం మేము చేస్తున్న పోరాటానికి ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని, మేము రాజకీయాలకతీతంగా వెంకటేశ్వర స్వామి భూములను కాపాడడం కోసమే పోరాటం చేస్తున్నామని, కానీ కొంతమంది ఆలయ భూములను కాపాడటంలో ఎలాంటి కృషి చేయకుండా కార్తీక పౌర్ణమి పేరుతో రాజకీయాలు చేస్తూ ఆలయ భూములను కాపాడటంలో విఫలమయ్యారని, అది ప్రజలందరికీ తెలిసిందేనని కావున ప్రజలు రాజకీయాలకతీతంగా దేవాలయ భూములను, ప్రభుత్వ భూములు కాపాడుకోవడం కోసం మాతో కలిసి రావాలని అన్నారు. రానున్న రోజుల్లో జగద్గిరిగుట్ట లో ఆలయ, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ప్రజలందరికీ తెలిసేలా పాదయాత్రలను నిర్వహించి ఆలయ భూముల ను తమ కబ్జాలో పెట్టుకొని రాజకీయం చేస్తున్న వారి ఆగడాలను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు మాదవులు, కార్మిక నాయకులు దుర్గాప్రసాద్, బాలాజీ, ముఖేష్, లానా, వెంకట్, ప్రశాంత్, నరేష్, బబ్లు, అనిల్, ప్రవీణ్ సాహు, మణి, హరీష్, రాజు, కిరణ్, రాకేష్, నరేందర్, శ్రీకాంత్, రాము, సత్యం, శశిధర్, రామ్, వేణు, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిని సందర్శించి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలి : డి ఎం హెచ్ ఓ డా. పి.శ్రీనివాస్

హైదరాబాద్ జిల్లాలో పల్స్ పోలియో 99.78 శాతం నమోదు.



హైదరాబాద్ జిల్లా నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): ఇంటింటి సందర్శన కార్యక్రమంలో భాగంగా ప్రతి చిన్నారులకు పులి చుక్కలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.శ్రీనివాస్ సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం 99.78 శాతంగా నమోదయిందని వెల్లడించారు. జిల్లాలో 0-5 సంవత్సరాల పిల్లలు :5,43,235 గాను 5,42,061 పిల్లలకు పోలియో చుక్కలు వేసి 99.78% పూర్తి చేయడం జరిగిందని , మిగతా 1184 చిన్నారులకు లక్ష్యం మేరకు ఇంటింటి సందర్శన సందర్భంలో భాగంగా పోలియో చుక్కలు తప్పక వేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్స్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, ఇతర అధికారులు పోలియో చుక్కలు వేసుకోని వారికోసం ఇంటింటిని సందర్శించి పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. బన్సీలాల్ పేట్ ప్రాంతంలో స్వయంగా పల్స్ పోలియో చుక్కలు పొందిన చిన్నారులను స్వయంగా పరిశీలించటం జరిగిందని, అర్హులైన పిల్లలు ఏదో కారణంతో పోలియో చుక్కలు వేసుకొని వారిని గుర్తించి పోలియో చుక్కలు వారి ఇంటి దగ్గరనే వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఏ ఒక్క చిన్నారిని కూడా తప్పకూడదని , అర్హులైన పిల్లలకు పోలియో చుక్కలు వేసి 100% లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అలాగే డి ఐ ఓ డా.శ్రీధర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిలక్ నగర్ ప్రాంతశీ బతుకమ్మ కుంట ఏరియాలో సందర్శించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఇంకా పోలియో చుక్కలు వేసుకుని 1,184 చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందించేందుకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు ఇంటింటి గృహ సందర్శన నిర్వహిస్తూ నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.

నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 24 (ప్రభాత కిరణమ్ న్యూస్): గాజులరామారం పరిధిలోని నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి ఎంతో పవిత్రమైన రోజని, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయాల అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ అధినేత, మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, కూన రవీందర్ గౌడ్, స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ఇంద్ర సేన గుప్తా, శ్రీరాములు, ఇంద్రసేన రెడ్డి, యాదగిరి, నరసింహ రెడ్డి, సురేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, బాలప్ప, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చలికాలంలో రోజూ తగినంత నీళ్లను తాగాల్సిందే.. నీరు తగ్గితే ఈ సమస్యలు వస్తాయి..

శరీరంలో నీటి కొరత ఏర్పడకుండా చూడడమే కాదు, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడడలోనూ నీరు కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శ్వాసనాళాల లోపలి పొరపై ఉండే శ్లేష్మం తగినంత తేమతో ఉండేలా సహాయపడుతుంది. ఈ శ్లేష్మం గాలితోపాటు లోపలికి వచ్చే ధూళి, అలర్జీ కారకాలు, ఇతర హానికర కణాలను అడ్డుకుంటుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే ఈ సమయంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం వల్ల ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల తగినంత నీరు తీసుకోవడం మరింత అవసరం.

శ్లేష్మంతో ఉపయోగమేమిటి..?

శ్వాసనాళాల్లో ఉండే శ్లేష్మం కేవలం దగ్గు, జలుబు సమయంలో ఏర్పడే పదార్థం మాత్రమే కాదు. ఇది శరీరానికి సహజ రక్షణ కవచంలా పనిచేస్తుంది. గాలితో లోపలికి వచ్చే ధూళి, సూక్ష్మజీవులు, కాలుష్య కణాలను పట్టుకుని ఉంచుతుంది. శ్వాసనాళాల్లో ఉండే వెంట్రుకల్లాంటి సన్నని నిర్మాణాలు ఈ శ్లేష్మాన్ని క్రమంగా గొంతు వైపు కదిలిస్తాయి. అక్కడి నుంచి అది మింగడం లేదా దగ్గడం ద్వారా బయటకు వెళ్తుంది. ఈ ప్రక్రియ సక్రమంగా జరగాలంటే శ్లేష్మం తగినంత పలుచగా, తేమతో ఉండాలి. శరీరంలో నీటి కొరత ఏర్పడితే అది చిక్కగా మారి బయటకు వెళ్లడం కష్టమవుతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి మరింత అసౌకర్యం కలుగుతుంది.



దాహం వేయకపోయినా నీళ్లను తాగాల్సిందే..

చలికాలంలో దాహం వేయకపోయినా క్రమం తప్పకుండా నీరు తాగాలి. శ్వాస, మూత్ర విసర్జన, చెమట ద్వారా శరీరం నిరంతరం నీటిని కోల్పోతుంది. జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల నీటి అవసరం పెరుగుతుంది. నీటితోపాటు సూప్‌లు, పులుసులు, పుచ్చకాయ, నారింజ, దోసకాయ, టమాటా వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు కూడా ఉపయోగపడతాయి. అయితే ఎక్కువ నీరు తాగడం వల్ల కాలుష్య ప్రభావం తొలగిపోదు. ఊపిరితిత్తుల్లోకి చేరిన కాలుష్య కణాలను నీరు బయటకు పంపలేదు. అందువల్ల గాలి నాణ్యత సూచనలు పాటించడం, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం తగ్గించడం, పొగకు దూరంగా ఉండడం, ఇంటి గాలి నాణ్యతను మెరుగుపరచడం అవసరం.

రోజుకు ఎంత నీరు తాగాలి..

ఊపిరితిత్తుల ఆరోగ్యానికి రోజుకు ఎంత నీరు తాగాలనే ప్రత్యేక పరిమాణం లేదు. వయసు, శరీర బరువు, శారీరక శ్రమ, వాతావరణం, ఆరోగ్య పరిస్థితులను బట్టి నీటి అవసరం మారుతుంది. దాహం వేసే వరకు వేచి ఉండకుండా రోజంతా కొద్దికొద్దిగా నీరు తాగాలి. గుండె లేదా మూత్రపిండాల సమస్యలతో నీటిని పరిమితంగా తీసుకోవాల్సినవారు వైద్యుల సూచన పాటించాలి. నిరంతర దగ్గు, ఆయాసం, అధిక కఫం, పిల్లికూతలు వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. ఉబ్బసం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు సూచించిన మందులను కొనసాగించాలి. తగినంత నీరు తాగడంతోపాటు వ్యాయామం, టీకాలు, కాలుష్య నివారణ, పొగకు దూరంగా ఉండడం కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యానికి అవసరమని నిపుణులు చెబుతున్నారు.

న్యుమోనియా అంటే ఏమిటి..లక్షణాలు ఎలా ఉంటాయి.. తగ్గేందుకు ఏం చేయాలి..?



న్యుమోనియా అంటే కేవలం దగ్గు, జ్వరం మాత్రమే కాదు. ఇది ఊపిరితిత్తులకు సోకే ఇన్ఫెక్షన్. దీని వల్ల ఊపిరితిత్తులు సాధారణంగా పనిచేయవు. సరైన సమయంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా లక్షణాలు మొదలైన తొలి 24 గంటల్లోనే వ్యాధిని గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ ఇన్ఫెక్షన్ కారణంగా ఊపిరితిత్తుల్లో చీము, ద్రవం పేరుకుపోయి రక్తంలోకి తగినంత ఆక్సిజన్ చేరకుండా అడ్డుకుంటాయి. అందువల్ల న్యుమోనియా అనుమానం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.

న్యుమోనియా లక్షణాలు ఎలా ఉంటాయి..?

న్యుమోనియా వచ్చినప్పుడు వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతినొప్పి, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో గందరగోళం, మగత, పెదవులు లేదా గోళ్లు నీలం రంగులోకి మారడం కూడా ప్రమాద సంకేతాలు. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే వెంటనే వైద్య సహాయం పొందాలి. ప్రతి ఒక్కరిలో లక్షణాలు ఒకేలా ఉండవు. వృద్ధులకు న్యుమోనియా వచ్చినప్పటికీ కొన్నిసార్లు జ్వరం కనిపించదు. పిల్లల్లో పాలు లేదా ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం, అసాధారణంగా చిరాకు పడడం, చురుకుదనం తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వృద్ధుల్లో అకస్మాత్తుగా గందరగోళం, బలహీనత లేదా రోజువారీ పనులు చేసుకునే సామర్థ్యం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

వైద్య పరీక్షలు చేయించాలి..

లక్షణాలు కనిపించిన తొలి 24 గంటల్లో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల వ్యాధి తీవ్రతను అంచనా వేయవచ్చు. రోగిని ఆసుపత్రిలో చేర్చాలా లేదా ఇంటి వద్ద చికిత్స అందించవచ్చా అనే విషయాన్ని వైద్యులు నిర్ణయిస్తారు. ఇందుకోసం రక్తపోటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయి, శ్వాస వేగం, గుండె కొట్టుకునే వేగం వంటి అంశాలను పరిశీలిస్తారు. అవసరాన్ని బట్టి శారీరక పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహిస్తారు. రోగి వయసు, ఇతర ఆరోగ్య సమస్యలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, స్పృహ స్థాయి, ఆక్సిజన్ స్థాయి ఆధారంగా ఆసుపత్రిలో చేర్చాలా వద్దా అనేది నిర్ణయిస్తారు. న్యుమోనియా బ్యాక్టీరియా, వైరస్ లేదా కొన్ని సందర్భాల్లో ఫంగస్ వల్ల వస్తుంది. బ్యాక్టీరియా వల్ల వచ్చిన న్యుమోనియాకు యాంటీబయాటిక్ మందులు ఉపయోగపడతాయి. వైరస్ వల్ల వచ్చిన న్యుమోనియాకు యాంటీబయాటిక్స్ పనిచేయవు. ఇతరులు వాడిన యాంటీబయాటిక్ మందులను సొంతంగా తీసుకోవడం వల్ల సరైన చికిత్స ఆలస్యం కావడమే కాకుండా మందులను తట్టుకునే బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం ఉంటుంది.

మందులను వాడాలి..

వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడుతూ, నిర్ణయించిన సమయానికి తిరిగి పరీక్ష చేయించుకోవాలి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పెరగడం, గందరగోళం, జ్వరం లేదా ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. వృద్ధులు, ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి. సరైన చికిత్స అందకపోతే న్యుమోనియా వల్ల శ్వాసకోశ వైఫల్యం వస్తుంది. ఇన్ఫెక్షన్ రక్తంలోకి వ్యాపించే ప్రమాదం కూడా ఉంటుంది. దగ్గు ఎక్కువగా ఉండి, జ్వరం లేకపోయినా తీవ్రమైన అలసట లేదా శ్వాస సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. పిల్లలు, వృద్ధుల్లో లక్షణాలు సాధారణంగా కనిపించవు, కాబట్టి కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. శ్వాస సంబంధిత ఇబ్బందులు కనిపించినప్పుడు వైద్య సహాయం పొందడంలో ఆలస్యం చేయకపోవడమే న్యుమోనియా వల్ల వచ్చే తీవ్రమైన సమస్యలను నివారించడంలో కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

మీ రోజువారీ డైట్‌లో వెల్లిపాయలుంటే కలిగే 10 ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసా..?



ఒక రకం మ్యాజికల్ ఫుడ్ ఐటమ్..! ఒకే రకం ఆహార పదార్థంతో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు దక్కాలంటే మీ డెయిలీ డైట్‌లో వెల్లుల్లి ఉండాల్సిందే. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్ యాంటీ సెప్టిక్ లక్షణాలు ఉండటంవల్ల గత కొన్ని శతాబ్దాలుగా వంటల్లో ఒక భాగమైపోయింది. దీనిలో అల్లిసిన్ అనే పదార్థంతోపాటు ఫాస్ఫరస్, జింక్, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లిలో విటమిన్ సి, కె, ఫోలేట్, నియాసిన్, థయామిన్ కూడా ఎక్కువ మోతాదులో లభిస్తాయి. ఆరోగ్య ప్రయోజనాలేగాక సుగంధ పరిమళాలను వెదజల్లే ఈ వెల్లుల్లిని ప్రతి ఒక్కరూ తమ డెయిలీ డైట్‌లో భాగం చేసుకుంటే కింది 10 రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అవేంటో తెలుసుకుందాం...

1. గుండెకు మేలు చేస్తుంది

ఈ భూమ్మీద ఇతర వ్యాధులతో పోల్చుకుంటే గుండె నొప్పి, గుండెపోటుతోనే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయి. అధిక రక్తపోటు అనేది ఈ తరహా అనారోగ్యాలకు ప్రధాన కారణం. వెల్లుల్లిని డెయిలీ డైట్‌లో భాగం చేసుకోవడం ద్వారా రక్తపోటు స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు.

2. జీర్ణశక్తి మెరుగుపడుతుంది

పచ్చి వెల్లుల్లిని మీ డైలీ డైట్‌లో భాగం చేయడం ద్వారా జీర్ణ సంబంధ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. దీనికి వాపును తగ్గించే లక్షణం ఉన్నది. పేగుల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. పచ్చి వెల్లుల్లిని డైట్‌లో భాగం చేసుకోవడంవల్ల పేగుల్లోని నులి పురుగులు తొలగించబడుతాయి. కడుపులోని ప్రమాదకరమైన బ్యాక్టీరియాను కూడా వెల్లుల్లి తొలగిస్తుంది. మొత్తానికి ఉదరం ఆరోగ్యానికి పచ్చి వెల్లుల్లి తోడ్పడుతుంది.

3. వ్యాధి నిరోధక శక్తి

వెల్లుల్లికి వ్యాధి నిరోధకతను పెంచే లక్షణం ఉన్నది. రోజూ పచ్చి వెల్లుల్లిని మీ డైట్‌లో భాగంగా తీసుకోవడం ద్వారా జలుబు, దగ్గు లాంటి సమస్యలు సాధ్యమైనంత త్వరగా తగ్గిపోతాయి. ప్రతి ఉదయం రెండు వెల్లుల్లి రెబ్బలను తింటే మంచి ఫలితాలు కనిపిస్తాయి. దీనిలోని వ్యాధినిరోధక లక్షణాల కారణంగా అంటువ్యాధుల లాంటివి ప్రబలినప్పుడు వెల్లుల్లి రెబ్బలను ఒక దారానికి గుచ్చి పిల్లలు, పసికందుల మెడలో వేస్తారు. పిల్లలు ఆ వాసన పీల్చడం ద్వారా వ్యాధికారక వైరస్, బ్యాక్టీరియా నశిస్తుంది.

4. చెడు కొవ్వు నిర్మూలన

వెల్లుల్లి డైలీ డైట్‌లో భాగంగా ఉండటంవల్ల శరీరంలో చెడు కొలెస్టరాల్ తగ్గుతుంది. వెలుల్లికి శరీరంలోని కొవ్వుల స్థాయిలను, చెడు కొలెస్టరాల్ స్థాయిలను తగ్గించే శక్తి ఉన్నదని పలు పరిశోధనల్లో, అధ్యయనాల్లో తేలింది. కాబట్టి ఏదేమైనా వెల్లుల్లి వినియోగానికి, శరీరంలో కొవ్వుల స్థాయికి మధ్య సహ సంబంధం ఏమిటో తెలుసుకునేందుకు మరిన్ని పరిశోధనలు జరుగాల్సిన అవసరం ఉన్నది.

5. సూక్ష్మజీవ నాశనిగా..

వెల్లుల్లిలోని సూక్ష్మజీవనాశక లక్షణాలు, ముఖ్యంగా అల్లిసిన్ అనే రసాయనం కారణంగా దానికి వైరస్‌లు, బ్యాక్టీరియాలతోపాటు శిలీంధ్రాల (ఫంగస్‌ల)పై కూడా పోరాడే శక్తి ఉన్నట్లు ఇటీవల జరిగిన పరిశోధనల్లో వెల్లడైంది. వెల్లుల్లిలోని వివిధ రసాయనాలకు ఆరోగ్యకరమైన కణాల మీద దాడిచేసే ప్రమాదకరమైన బ్యాక్టీరియాలను నిర్మూలించే సత్తా ఉన్నదని పరిశోధకులు గుర్తించారు.

6. నొప్పులు, వాపుల నివారణి

వెల్లుల్లి మంచి నొప్పి నివారణిగానే కాకుండా, వాపు నివారణిగా కూడా పనిచేస్తుంది. నొప్పిగా ఉన్న కీళ్లపైన, కండరాలపైన వెల్లుల్లి నూనెతో మర్దన చేస్తే కాసేపట్లో ఉపశమనం లభిస్తుంది. కీళ్లవాతం, నరాల సంబంధ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నవాళ్లకు ఆ సమస్య నుంచి బయటపడేసే దివ్యమైన ఔషధంగా వెల్లుల్లి పనిచేస్తుంది.

7. చర్మ ఆరోగ్యం

వెల్లుల్లిలోని యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలవల్ల చర్మంపై మొటిమలు, కురుపులు లాంటి వాటిని పోగొట్టే శక్తి దానికి ఉంది. ముఖంపై బ్యాక్టీరియాను నశింపజేయడం ద్వారా మొటిమలు మటుమాయం అవుతాయి. మొటిమలపై పచ్చి వెల్లుల్లి రసాన్ని రుద్దడం ద్వారా మొటిమలు తగ్గిపోతాయని ఇటీవల జరిగిన కొన్ని పరిశోధనల్లో తేలింది. అయితే, చర్మ వ్యాధులకు చికిత్స పొందుతున్నవారు వెల్లుల్లి రసం పూసుకోవడంవల్ల చర్మం పాలిపోతుంది. అందువల్ల అలాంటివారు తమ డెర్మటాలజిస్ట్ సలహా మేరకు మాత్రమే ఇలాంటి చిట్కాను అమలు చేయాలి.

8. క్యాన్సర్ నిరోధకం

వెల్లుల్లిలో క్యాన్సర్‌ను నిరోధించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. తరచూ వెల్లుల్లిని ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా క్యాన్సర్ కణాలను విస్తరింపజేసే పదార్థాలను నశింపజేస్తుంది. ఇప్పటికే జరిగిన పరిశోధనల ద్వారా వెల్లుల్లిలో యాంటీ క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయని తేలింది. కానీ వెల్లుల్లి యాంటీ క్యాన్సర్ యాక్టివిటీకి సంబంధించి మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉన్నది.

9. యాంటీ ఆక్సిడెంట్స్

వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ విస్తారంగా ఉన్నాయి. అందుకే ఇది ఆక్సిడేటివ్ ట్రెస్‌ను తగ్గిస్తుంది. దైహిక బాధను నివారిస్తుంది. ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతుంది. వెల్లుల్లిలో 20కి పైగా పాలిఫెలోనిక్ కాంపొనెంట్స్ ఉన్నాయి. అందుకే ఇది ఫ్లావొనాయిడ్స్, పాలీఫెనాల్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్స్‌లను అధికంగా కలిగిన ఆహార పదార్థాల్లో ఒకటిగా ఉంది. యాంటీ ఆక్సిడెంట్స్ క్యాన్సర్, మధుమేహం, అల్జీమర్స్, హృదయ వ్యాధులు లాంటివి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

10. రక్తం గడ్డకట్టకుండా రక్షణ

వెల్లుల్లికి రక్తంలో ప్లేట్‌లెట్స్ స్టిక్‌నెస్‌ను తగ్గించి రక్తాన్ని గడ్డకట్టకుండా చేసే సామర్థ్యం ఉంది. హృదయం మంచి రక్తాన్ని దేహ భాగాలకు తీసుకెళ్లే ధమనులు పెలుసుబారకుండా వెల్లుల్లి అడ్డుకుంటుంది. రక్తనాళాలు గట్టిగా, ఇరుకుగా మారేందుకు కారణమయ్యే ప్లాక్ (ఒక రకం పాచి) ను వెల్లుల్లి నిర్మూలిస్తుంది. అందుకే ఒకే ఫుడ్ ఐటమ్‌తో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే మీ డైలీ డైట్‌లో వెల్లుల్లిని భాగంగా చేసుకోండి.

ఇడ్లీలను ప్రోటీన్లు ఉండేలా ఆరోగ్యకరంగా ఇలా తయారు చేసుకోండి..

ఎంతో రుచిగా ఉంటాయి..



ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచిలేని వంటకాలే తినాలని, ఇష్టమైన పదార్థాలకు దూరంగా ఉండాలని చాలామంది భావిస్తుంటారు. కానీ సంప్రదాయ వంటకాలకు చిన్న మార్పులు చేస్తే రుచితోపాటు పోషకాలు కూడా పొందవచ్చు. ఇందుకు మంచి ఉదాహరణ అధిక ప్రోటీన్లు ఉండే మినీ ఇడ్లీలు. ఈ అల్పాహారంలో 23 గ్రాముల ప్రోటీన్ ఉండడంతోపాటు 300 కేలరీల కంటే తక్కువ శక్తి లభిస్తుంది.

కావల్సిన పదార్థాలు..

ఈ ఇడ్లీల తయారీకి 100 గ్రాముల మొలకెత్తిన పెసలు, 100 గ్రాముల తక్కువ కొవ్వు ఉండే పనీర్, 30 గ్రాముల ఓట్స్, 50 గ్రాముల తక్కువ కొవ్వు పెరుగు, ఒక టీ స్పూన్ జీలకర్ర, తగినంత ఉప్పు, అర టీ స్పూన్ ఈనో, అవసరమైనంత నీరు తీసుకోవాలి. పోపు కోసం అర టీ స్పూన్ ఆలివ్ నూనె, అర టీ స్పూన్ ఆవాలు, అర టీ స్పూన్ మినప్పప్పు, ఒకటి లేదా రెండు ఎండు మిరపకాయలు, ఆరు నుంచి ఎనిమిది కరివేపాకులు, కావాలనుకుంటే పచ్చిమిర్చి, కొద్దిగా ఉప్పు సిద్ధం చేసుకోవాలి.

ఎలా తయారు చేయాలి..?

ముందుగా మొలకెత్తిన పెసలు, పనీర్ ముక్కలు, జీలకర్ర, ఉప్పు, కొద్దిగా నీరు మిక్సీలో వేసి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. ఆ తర్వాత ఓట్స్, పెరుగు వేసి మరోసారి మిక్సీ పట్టాలి. ఈ పిండిని 10 నుంచి 15 నిమిషాల పాటు పక్కన ఉంచాలి. ఇడ్లీలను ఆవిరిపై ఉడికించే ముందు ఈనో వేసి మెల్లగా కలపాలి. ఇడ్లీ ప్లేట్లకు కొద్దిగా నూనె రాసి పిండిని చిన్న చిన్న గుంతల్లో పోసి 10 నుంచి 12 నిమిషాల పాటు ఆవిరిపై ఉడికించాలి.

మరోవైపు బాణలిలో ఆలివ్ నూనె వేడి చేసి ఆవాలు, మినప్పప్పు, ఎండు మిరపకాయలు, కరివేపాకు వేసి వేయించాలి. ఉడికిన ఇడ్లీలను ప్లేట్ల నుంచి తీసి ఈ పోపులో వేసి సుమారు రెండు నిమిషాల పాటు కలపాలి. చివరగా కొద్దిగా పొడి మసాలా చల్లుకోవాలి. కొబ్బరి ముక్కలు, ఉప్పు, కరివేపాకు, నీరు కలిపి మిక్సీలో మెత్తగా రుబ్బితే కొబ్బరి చట్నీ సిద్ధమవుతుంది. వేడివేడి మినీ ఇడ్లీలను ఈ చట్నీతో కలిపి వడ్డించుకోవచ్చు. సాధారణ ఇడ్లీలకు భిన్నంగా మొలకెత్తిన పెసలు, పనీర్, ఓట్స్ కలిపి తయారుచేసే ఈ అల్పాహారం ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని కోరుకునేవారికి మంచి ప్రత్యామ్నాయంగా ఉంటుంది

షుగర్ కంట్రోల్‌లో ఉండాలంటే మీ ఆహారంలో ఇవి భాగం కావాల్సిందే..!



వయసుతో నిమిత్తం లేకుండా ఇప్పుడు అన్ని వయసుల వారికి మధుమేహం వస్తున్నది. ఈ దీర్ఘకాలిక వ్యాధి ఇంతలా పెరిగిపోవడానికి కారణం.. సమయపాలన లేని ఆహారపు అలవాట్లు ఒత్తిళ్లతో కూడిన జీవన విధానమేనని వైద్యులు చెబుతున్నారు. అయితే ఒక్కసారి మనం షుగర్ బారిన పడ్డామంటే.. దానికితగ్గ మెడిసిన్లు వాడటం ఎంత ముఖ్యమో తగిన ఆహార నియమాలు పాటించడం కూడా అంతే ముఖ్యం. లేదంటే ఒంట్లో చక్కెర స్థాయిలు పెరిగి మరిన్ని ఇబ్బందుల్లో పడటం ఖాయం. కాబట్టి మధుమేహులు తప్పకుండా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..?

ఆకు కూరలు

షుగర్ పేషెంట్లకు అన్ని రకాల ఆకు కూరలు మంచివే. అయితే అన్నిటికంటే పాలకూర ఇంకా మంచిది. ఎందుకంటే దీనిలో కావాల్సినంత ఫైబర్ ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారం వెంటనే జీర్ణం కాకుండా చూస్తుంది. దీనివల్ల ఆహారంలోని చక్కెరలు ఒకేసారి రక్తంలో కలువకుండా ఉంటాయి. షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉండదు.

కాయగూరలు

ఇక కాయగూరల విషయానికొస్తే మధుమేహం ఉన్నవారు టమాట, వంకాయ, బీరకాయ, గోకరకాయ, చిక్కుడుకాయ, బెండకాయ, క్యాబేజి, కాలీఫ్లవర్, బ్రకోలి, దోసకాయ, మునగకాయ, సొరకాయ లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. అయితే వీటన్నిటికంటే టమాటాలు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువ. పైగా జ విటమిన్ ఉంటుంది. సాధారణంగా డయాబెటిస్ ఉన్నవారికి కంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి టమాటాల్లో ఉండే విటమిన్ ూా కంటి చూపును మెరుగుపరుస్తుంది.

బ్రకోలి

డయాబెటిస్ ఉన్నవారికి బ్రకోలీ కూడా మంచి ఆహారం. దీనిలో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉంటాయి. ఫైబర్‌తోపాటు విటమిన్ ూా, జ, ఖ ఉంటాయి. దాంతో ఇది మన రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో గుండె సమస్యలు రాకుండా చేసే యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది శరీరంలో వేడిని కూడా తగ్గిస్తుంది.

పప్పు దినుసులు

షుగర్ పేషెంట్ల ఆహారంలో పప్పు దినుసులు ఎక్కువగా ఉండేలా చూడాలి. పప్పు దినుసుల నుంచి లభించే ప్రోటీన్‌లు మాంసాహారంలో లభించే ప్రోటీన్‌ల కంటే మేలైనవి. ఇవి ప్రోటీన్లతోపాటు ఫైబర్స్‌ను కూడా అధికంగా కలిగి ఉంటాయి. ఈ రెండు పదార్థాలు రక్తంలోని చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంచుతాయి.

చేపలు

మధుమేహం ఉన్నవారు చేపలు తింటే చాలా మంచిది. హెర్రింగ్, సార్డైన్, సాల్మన్, అల్బకోర్, ట్యూనా, మాకేరాల్ వంటి చేపల్లో ఒమేగా-3 ఫాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె, రక్తనాళాల ఆరోగ్యాన్ని పెంచుతాయి. అందుకే షుగర్ పేషెంట్లు వారంలో ఒక్క రోజైనా చేపలను తింటే మంచిది. అయితే వేపుళ్ల రూపంలో కాకుండా, ఉడికించి తినడం ఉత్తమం.

ఓట్స్, బెర్రీస్

ఇవి శరీరంలోని చెడు కొవ్వులను తగ్గించి, రక్తంలోని చక్కెర స్థాయిలను సాధారణ స్థితిలో ఉంచే ఆరోగ్యవంతమైన ఫైబర్‌ను కలిగి ఉంటుంది. ప్లెయిన్ ఓట్స్ తక్కువ చక్కెరలను కలిగి ఉండి, నెమ్మదిగా జీర్ణమవుతాయి. బెర్రీస్ తక్కువగా కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి. దాంతో రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంటాయి.

లావుపొట్టను ఇట్టే తగ్గించే ఈ డ్రింక్ గురించి మీకు తెలుసా..?



చాలామంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. కొందరికి ఊబకాయం లేకపోయినా కేవలం లావుపొట్టతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లావుపొట్ట కారణంగా కుదురుగా కూర్చోవాలన్నా, వంగాలన్నా కష్టంగా ఉంటుంది. ఇలాంటి వారు పొట్ట తగ్గించుకోవడానికి నానా తిప్పలు పడుతుంటారు. రకరకాల పద్ధతులను పాటిస్తుంటారు. అయినా ఫలితం లేక విసిగిపోతారు. కానీ ఈ డ్రింక్‌ను రోజుకు రెండుసార్లు తాగితే మీ పొట్ట ఇట్టే కరిగిపోతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ డ్రింక్ ఏమిటి..? దాన్ని ఎలా తయారు చేసుకోవాలి..? తదితర వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..

తయారీ ఇలా..

ఒక స్పూన్ అల్లం పేస్టు, రెండు అంగుళాల దాల్చిన చెక్క, ఒక నిమ్మకాయ, అర స్పూన్ మిరియాలతో ఈ స్పెషల్ డ్రింక్‌ను తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక గిన్నె పెట్టుకోవాలి. అందులో రెండు గ్లాసులు నీళ్లు పోయాలి. తర్వాత అందులో అల్లం పేస్టు, దాల్చిన చెక్క, స్పూన్ మిరియాలు కచ్చాపచ్చాగా దంచుకుని కలుపుకోవాలి. తర్వాత నిమ్మకాయలో సగాన్ని నాలుగు ముక్కలుగా కోసి అందులో వేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఓ పది నిమిషాలపాటు మరిగించుకోవాలి. ఆ తర్వాత ఈ నీటిని వడకట్టి ఒక పరిశుభ్రమైన పాత్రలోకి తీసుకోవాలి. అంతే మీ పొట్టను తగ్గించే స్పెషల్ డ్రింక్ రెడీ అయినట్టే. ఈ స్పెషల్ డ్రింక్‌ను ఉదయాన్నే ఒకసారి, సాయంత్రం ఒకసారి వరుసగా కొన్ని రోజులపాటు గోరువెచ్చగా తాగాలి. ఇలా చేస్తే 15 రోజుల్లోనే చక్కటి ఫలితం కనిపిస్తుంది. ఒంట్లోని అదనపు కొవ్వు కరిగి బరువు తగ్గుతారు. బానపొట్ట నాజూగ్గా మారుతుంది. ఇంకెందుకు ఆలస్యం ట్రై చేయండి మరీ..

ప్రయోగశాలలో తయారైన వజ్రం నిజమైనదేనా? దానిని ఎలా గుర్తించగలం?











ఈ వెలుగుల విలువెంత!

ఒకప్పుడు వజ్రం కొనాలంటే భారీగా ఖర్చు చేయాల్సి వచ్చేది. ఇక సామాన్యులకైతే అది కలే. దాని మెరుపు, దృఢత్వం, తరతరాలకు అందించే ఆస్తి అనే అభిప్రాయం వజ్రాలకు ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. కానీ, ఇప్పుడు వజ్రాల మార్కెట్‌లో కొత్త మార్పు కనిపిస్తున్నది. భూమి పొరల్లో ఏర్పడే సహజమైన వజ్రాలకు ప్రత్యామ్నాయంగా ప్రయోగశాలల్లో తయారవుతున్న ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ (ఝఎ-+తీశీఎఅ ఐఱఎశీఅఎం) అడుగడుగునా అందుబాటులోకి వచ్చాయి. ధర తక్కువగా ఉండటం, సహజమైన వజ్రాలతో సమానమైన లక్షణాలు ఉండటం వీటికి ఆదరణ పెరగడానికి కారణాలు. మధ్యతరగతి వారికి తక్కువ ధరలో వజ్రాలు కొనుగోలు చేసే అవకాశం లభిస్తున్నది. కానీ ఇక్కడ కొన్ని ప్రశ్నలు! ప్రయోగశాలలో తయారైన వజ్రం నిజమైన వజ్రమేనా? దానిని ఎలా గుర్తించగలం? వాటి ధర ఎలా నిర్ణయిస్తారు? కొనుగోలు చేశాక తిరిగి అమ్ముకోవచ్చా? సంస్థలు ప్రకటించే ఎక్స్ఛేంజ్ హామీలకు ఎంతవరకు విలువ ఉంది? అన్నింటికన్నా ముఖ్యంగా వీటిని పెట్టుబడిగా చూడవచ్చా? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ ప్రపంచాన్ని కొంచెం లోతుగా సానబట్టాల్సిందే సాధారణంగా వజ్రాలు భూమి లోపల అత్యంత అధిక ఉష్ణోగ్రతలు, పీడనం ఉన్న పరిస్థితుల్లో కోట్ల సంవత్సరాల కాలంలో ఏర్పడతాయి. భూమి లోపలి కార్బన్ అణువులు ప్రత్యేకమైన స్ఫటిక నిర్మాణంలో అమరడం వల్ల ఇవి తయారవుతాయి. ఇదే ప్రక్రియను ప్రయోగశాలల్లో అనుకరిస్తూ వజ్రాలు తయారు చేస్తున్నారు. వీటినే ల్యాబ్ గ్రోన్ లేదా సింథటిక్ డైమండ్స్ అంటారు. అలాగని వజ్రంలా కనిపించే ల్యాబ్ గ్రోన్ డైమండ్ ఓ గాజు ముక్క కాదు. సాధారణ నగల్లో ఉపయోగించే క్యూబిక్ జిర్కోనియా (జబఎఅఎ్గ అతీఎశీఅఱు), మొయిసానైట్ (వీశీఅంఝఅఱ్వ) వంటి రాళ్లతో సమానమూ కాదు. సహజ వజ్రం, ల్యాబ్ గ్రోన్ వజ్రం రెండిటిలోనూ కార్బన్ అణువులే ఉంటాయి. వాటి స్ఫటిక నిర్మాణం కూడా ఒకటే. అవి ఏర్పడిన విధానంలో, ప్రదేశంలో, కాలంలోనే తేడా ఉంటుంది.

ఇది భూమి లోపల వజ్రాలు ఏర్పడే పరిస్థితులకు దగ్గరగా ఉంటుంది. దీనికోసం...

-- కార్బన్ మూల పదార్థాన్ని ఒక చిన్న వజ్రపు సీడ్‌తో కలిపి ప్రత్యేక పరికరంలో ఉంచుతారు.

-- అధిక పీడనం, ఉష్ణోగ్రతలతో నియంత్రిత వాతావరణాన్ని సృష్టిస్తారు.

-- కార్బన్ అణువులు సీడ్‌పై స్ఫటిక రూపంలో పెరుగుతాయి.

-- కొంతకాలానికి వజ్రపు స్ఫటికం ఏర్పడుతుంది.

ఈ విధానంలో కార్బన్ వాయువు నుంచి కార్బన్ అణువులు వజ్రపు సీడ్‌పై పొరలుగా పేరుకుపోయి స్ఫటికాన్ని ఏర్పరుస్తాయి. దీనికోసం...

-- ప్రత్యేక వాక్యూమ్ చాంబర్‌లో వజ్రపు సీడ్‌ను ఉంచుతారు.

-- కార్బన్ కలిగిన వాయువులతో నియంత్రిత వాతావరణాన్ని సృష్టిస్తారు.

-- వాయువులోని కార్బన్ అణువులు విడిపోయి సీడ్‌పై పేరుకుపోతాయి.

-- క్రమంగా వజ్రపు స్ఫటికం పెరుగుతుంది.

ఎలా గుర్తించగలం ల్యాబ్ గ్రోన్, సహజమైన వజ్రం చూడటానికి రెండూ ఒకేలా మెరుస్తాయి. సాధారణ కంటితో చూసి ఏది సహజ వజ్రమో, ఏది ప్రయోగశాలలో తయారైందో చెప్పడం సాధ్యం కాదు. ఎందుకంటే వాటి రసాయన నిర్మాణం, మెరుపు, దృఢత్వాలలో ఎలాంటి తేడా అనిపించదు. ల్యాబ్ గ్రోన్ డైమండ్ తక్కువ ధరలో లభిస్తున్నదని దాని నాణ్యత కూడా తక్కువ అని భావించకూడదు. అదే సమయంలో రెండూ నిజమైన వజ్రాలే కాబట్టి వాటి మార్కెట్ విలువ కూడా ఒకేలా ఉంటుందని అనుకోకూడదు. ఇక్కడే ఓ చిక్కు ఉంది. కొన్నిసార్లు ల్యాబ్ గ్రోన్ వజ్రాలను సహజ వజ్రాలుగా చూపించే అవకాశం ఉంది. అందుకే వాటిని గుర్తుపట్టే మార్గాలు తెలుసుకోవాలి. లేజర్ ఇన్‌స్క్రిప్షన్: కొన్ని ల్యాబ్ గ్రోన్ వజ్రాల అంచులపై (+అతీఎశ్రీవ) లేజర్‌తో ఝఎశీతీఫ్‌శీతీఎ +తీశీఎఅ' అనో సంబంధిత రిపోర్టు నంబరో చెక్కుతారు. మైక్రోస్కోప్ ద్వారా పరిశీలిస్తేనే ఇవి కనిపిస్తాయి. జెమాలజీ పరీక్ష: వజ్రం లోపలి నిర్మాణం, అందులోని సూక్ష్మమైన లోపాలు (×అఎశ్రీబంఅశీఅం), రంగు, కాంతికి స్పందించే విధానం వంటి లక్షణాలను నిపుణులు పరిశీలిస్తారు. స్పెక్ట్రోస్కోపీ పరీక్షలు: యూవీ ఫ్లోరెసెన్స్, ఫొటో ల్యూమెనెసెన్స్, ఇఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ లాంటి పరీక్షలతో వజ్రం సహజంగా ఏర్పడిందా, ప్రయోగశాలలో తయారైందా అనేది నిర్ధారిస్తారు. సర్టిఫికేషన్: ప్రతి వజ్రంతో పాటు ఓ సర్టిఫికేషన్ వస్తుంది. కొనుగోలు సమయంలో వజ్రం గురించి జెమాలజీ సంస్థ ఇచ్చే ఆ రిపోర్టు తప్పనిసరిగా తీసుకోవాలి. అందులో వజ్రం ల్యాబొరేటరీ- గ్రోన్ అని స్పష్టంగా పేర్కొనాలి. ఈ విషయంలో ఎశీశ్రీఱ్ఝఅతీవ +వఎశీశ్రీశీస్త్రఅఝ్రశ్రీ ఝఎశీతీఫ్‌శీతీఅవం (ఎ+ఎ), +వఎ ఎవర్అఅస్త్ర ఝఎశీతీఫ్‌శీతీఎ (+ఎ), ×ఱ్వతీఅఫ్అశీఱ్ఝశ్రీ +వఎశీశ్రీశీస్త్రఅఝ్రశ్రీ ×అర్ఱ్బ్వ (×+×) లాంటి సంస్థల రిపోర్టులు ఉపయోగపడతాయి. రిపోర్టులోని నంబర్‌ను సంబంధిత సంస్థ వెబ్‌సైట్‌లో పరిశీలించి, అది అదే వజ్రానికి సంబంధించినదో లేదో నిర్ధారించుకోవాలి.

విలువ ఇలా నిర్ణయిస్తారు

సహజ వజ్రాల లాగానే ల్యాబ్ గ్రోన్ వజ్రాల నాణ్యతను కూడా 4జం ఆధారంగా అంచనా వేస్తారు. వజ్రాన్ని ఏ విధంగా కోసి, పాలిష్ చేశారనే అంశం. దీని వల్ల కాంతి రిఫ్లెక్షన్, మెరుపు ప్రభావితమవుతాయి. వజ్రంలో రంగు ఎంత తక్కువగా ఉందన్నదాని మీద గ్రేడ్ ఆధారపడి ఉంటుంది. సాధారణంగా ఐ నుంచ్గి వరకు రంగు గ్రేడింగ్ విధానం ఉపయోగిస్తారు. వజ్రం లోపల లేదా ఉపరితలంపై ఉండే సూక్ష్మమైన మచ్చలు, లోపాల ఆధారంగా స్వచ్ఛతను అంచనా వేస్తారు. ఝుతీఫ్ (క్యారెట్): వజ్రం బరువును సూచిస్తుంది. ఒక క్యారెట్ అంటే 200 మిల్లీ గ్రాములు. అయితే ఈ నాలుగు అంశాలతోనే మార్కెట్ ధర నిర్ణయించరు. వజ్రం ఏ పద్ధతిలో తయారైంది, దానికి చేసిన అదనపు మార్పులు, తయారీ సంస్థ, డిమాండ్-సరఫరా, బ్రాండ్ ఆభరణం తయారీ ఖర్చు లాంటి అంశాలూ ప్రభావం చూపుతాయి.

ఎక్కడైనా మార్చుకోవచ్చా?

ల్యాబ్ గ్రోన్ డైమండ్ నగలను విక్రయించే సంస్థలు వినియోగదారులను ఆకర్షించడానికి అనేక ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. వాటిలో ముఖ్యమైనది ఎక్స్ఛేంజ్ లేదా బైబ్యాక్ సౌకర్యం. కొన్ని సంస్థలు తమ దగ్గర కొనుగోలు చేసిన ల్యాబ్ గ్రోన్ డైమండ్‌ను భవిష్యత్తులో తిరిగి ఇచ్చి మరో నగను తీసుకోవచ్చని చెబుతున్నాయి. మరికొన్ని సంస్థలు పాత నగను ఇచ్చి కొత్త నగ కొనుగోలు చేయవచ్చని ప్రకటిస్తున్నాయి. అయితే ఇక్కడ ఒక విషయం స్పష్టంగా అర్థం చేసుకోవాలి. ఒక సంస్థ ఇచ్చే ఎక్స్ఛేంజ్ హామీ అన్ని నగల దుకాణాలకూ వర్తించే నియమం కాదు. ఉదాహరణకు...

-- ఒక సంస్థ, తన దగ్గర కొనుగోలు చేసిన వజ్రాలనే తిరిగి తీసుకోవచ్చు.

-- మరొక సంస్థ తమ బ్రాండ్‌కు చెందిన నగలను మాత్రమే ఎక్స్ఛేంజ్ చేయవచ్చు.

-- ఇంకొన్ని సంస్థలు నిర్దిష్ట కాలవ్యవధిలో మాత్రమే ఈ సౌకర్యాన్ని కల్పించవచ్చు.

-- కొన్ని సంస్థలు వజ్రం విలువను కాకుండా, కొత్త నగ కొనుగోలుపై కొంత క్రెడిట్ లేదా తగ్గింపును మాత్రమే అందించవచ్చు.

-- మరికొన్ని సంస్థలు వజ్రాన్ని తిరిగి తీసుకున్నా, నగలోని బంగారం విలువను విడిగా లెక్కించవచ్చు.

అందువల్ల ఎక్స్ఛేంజ్ అనే పదాన్ని చూసి పూర్తి మొత్తాన్ని తిరిగి పొందవచ్చని భావించకూడదు. వాటి కొనుగోలు సమయంలో నిర్మొహమాటంగా కొన్ని ప్రశ్నలకు జవాబు తెలుసుకోవాలి...

ఎక్స్ఛేంజ్ ఎప్పుడైనా చేసుకోవచ్చా? లేక గడువు ఉందా?

కొనుగోలు చేసిన సంస్థలోనే మార్చుకోవాలా?

ఇతర బ్రాండ్ల ల్యాబ్ గ్రోన్ వజ్రాలను కూడా తీసుకుంటారా?

వజ్రం కొనుగోలు ధరను పరిగణనలోకి తీసుకుంటారా? లేక అప్పటి మార్కెట్ ధరను పరిగణనలోకి తీసుకుంటారా?

ఎక్స్ఛేంజ్ సమయంలో ఎంత శాతం విలువ తగ్గిస్తారు?

నగను మార్చుకోవడానికి అదనంగా మేకింగ్ చార్జీలు, పన్నులు చెల్లించాలా?

సర్టిఫికెట్, ఒరిజినల్ బిల్లు తప్పనిసరా?

మంచి పెట్టుబడేనా!

వజ్రం అంటేనే విలువైన ఆస్తి, తరతరాలకు అందించే సంపద అనే భావన సమాజంలో ఉంది. అందుకే చాలామంది వాటిని కొనుగోలు చేసేటప్పుడు భవిష్యత్తు విలువను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. కానీ, ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ విషయంలో ఈ ఆలోచనను కొంత మార్చుకోవాలి. వీటిని ఆభరణాలుగా, అలంకరణ వస్తువులుగా చూడాలే కానీ, పెట్టుబడి సాధనంగా చూడటం ప్రమాదకరం. అందుకు కారణాలు స్పష్టం ఉత్పత్తి పెరిగే కొద్దీ ధర తగ్గే అవకాశం: సహజ వజ్రాలు పరిమితంగా లభిస్తాయి. కానీ ల్యాబ్ గ్రోన్ వజ్రాలను సాంకేతికత ఆధారంగా పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేయవచ్చు. కొత్త తయారీదారులు మార్కెట్‌లోకి వస్తున్న కొద్దీ పోటీ పెరుగుతుంది. ఫలితంగా ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. సాంకేతిక అభివృద్ధి: ఈరోజు ఒక వజ్రాన్ని తయారుచేయడానికి అయ్యే ఖర్చు, భవిష్యత్తులో అదే పరిమాణం, నాణ్యత కలిగిన వజ్రాన్ని తయారుచేయడానికి అయ్యే ఖర్చుతో సమానంగా ఉండకపోవచ్చు. ఉత్పత్తి సులభతరం కావడం వల్ల పాత వజ్రాల రీసేల్ ధరలపై ప్రభావం పడవచ్చు. మార్కెట్ పరిమితం: సహజ వజ్రాలకు ఉన్న మార్కెట్ వ్యవస్థ, కొనుగోలుదారుల నెట్‌వర్క్, ఔట్ లెట్స్... ల్యాబ్ గ్రోన్ వజ్రాలకు లేవు. దాంతో కొనుగోలు చేసిన నగను తిరిగి విక్రయించాలనుకున్నప్పుడు ఆశించిన ధర లభించకపోవచ్చు. కొనే ధర.. అమ్మే వెల: ఒక నగను కొనుగోలు చేసేటప్పుడు వజ్రం ధరతో పాటు బంగారం, డిజైన్, మేకింగ్ చార్జీలు, బ్రాండ్ మార్జిన్, పన్నులు కలుస్తాయి. కానీ, తిరిగి విక్రయించే సమయంలో వీటన్నిటికీ మీరు చెల్లించిన మొత్తం తిరిగి రావడం సాధ్యం కాదు. అందుకే ఆభరణంగా కొనాలనుకుంటే ల్యాబ్ గ్రోన్ డైమండ్ మంచి ప్రత్యామ్నాయం కావచ్చు. కానీ, డబ్బును పెంచుకోవాలనే ఉద్దేశంతో కొనుగోలు చేయాలనుకుంటే దాని రీసేల్ విలువ, ధరల చరిత్రను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి.

కొనేటప్పుడు జాగ్రత్తలు..

ల్యాబ్ గ్రోన్ వజ్రాల మార్కెట్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కొన్ని జాగ్రత్తలు అవసరం.

ల్యాబ్ గ్రోన్ అని స్పష్టంగా ఉందో లేదో చూడాలి: సహజ వజ్రం, ప్రయోగశాలలో తయారైన వజ్రం రెండిటి మధ్య ధరల్లో గణనీయమైన వ్యత్యాసం ఉంటుంది. కాబట్టి బిల్లు, సర్టిఫికెట్‌లో వజ్రం ఏ రకానికి చెందిందో స్పష్టంగా ఉండాలి. సర్టిఫికెట్ తప్పనిసరి: వజ్రం క్యారెట్, కలర్, క్లారిటీ, కట్ వంటి వివరాలతో పాటు అది ఎఎ పద్ధతిలో తయారైందా, జఎణ పద్ధతిలో తయారైందా అనే వివరాలు కూడా తెలుసుకోవాలి. విలువలను విడిగా తెలుసుకోవాలి: నగలో ఎంత బంగారం ఉంది? దాని స్వచ్ఛత ఎంత? వజ్రం ధర ఎంత? మేకింగ్ చార్జీలు ఎంత? పన్నులు ఎంత? అనే వివరాలు బిల్లులో విడివిడిగా ఉండాలి. నిబంధనలు చదవాలి: ప్రకటనల్లో చెప్పే హామీలను నమ్మకుండా వాటికి సంబంధించిన పూర్తి నిబంధనలను చదవాలి. తిరిగి విక్రయించే సమయంలో ఎంత మొత్తం లభిస్తుందో అర్థం చేసుకోవాలి. ఆన్‌లైన్ ధరలతో పోల్చాలి: ఒకే క్యారెట్, ఒకే కట్, ఒకే కలర్, ఒకే క్లారిటీ ఉన్న వజ్రాలను వివిధ సంస్థల్లో పోల్చాలి. రిటర్న్ పాలసీ: కొనుగోలు చేసిన తర్వాత వజ్రంలో లోపం కనిపిస్తే లేదా సర్టిఫికెట్‌లో పేర్కొన్న వివరాలకు సరిపోకపోతే ఏం చేయాలన్నది ముందే తెలుసుకోవాలి. బంగారానికి దీ×ూ హాల్‌మార్క్: వజ్రం ల్యాబ్ గ్రోన్ అయినంత మాత్రాన దానికి అమర్చిన బంగారం నాణ్యతలో రాజీ పడాల్సిన అవసరం లేదు. నగలో వాడిన బంగారం స్వచ్ఛతనూ పరిశీలించాలి. ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ మనకు ఒక కొత్త ఆలోచనను పరిచయం చేస్తున్నాయి. విలువైన వస్తువు కావాలంటే అది ప్రకృతిలోనే ఏర్పడాలా? సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన వస్తువుకు విలువ ఉండదా? అనే ప్రశ్నలను ముందుకు తెస్తున్నాయి. ల్యాబ్ గ్రోన్ డైమండ్ కూడా వజ్రమే. దాని మెరుపు, కాఠిన్యం, భౌతిక లక్షణాలు సహజ వజ్రాలకు సమానంగా ఉంటాయి. కానీ, దాని అరుదైన లక్షణం, మార్కెట్ విలువ, రీసేల్ వాల్యూ మాత్రం వేరుగా ఉంటాయి. తక్కువ ధరలో అందమైన నగలు కావాలనుకునేవారికి ఇవి ఒక మంచి ఎంపిక కావచ్చు. అయితే భవిష్యత్తులో ధర పెరుగుతుందనే ఆశతో కొనుగోలు చేయడం మాత్రం సరైన నిర్ణయం కాకపోవచ్చు. చివరగా గుర్తుంచుకోవాల్సింది ఒక్కటే.. వజ్రం కొనేటప్పుడు దాని మెరుపును మాత్రమే కాదు, దాని మూలాన్ని, నాణ్యతను, ధరను, భవిష్యత్తు విలువను కూడా పరిశీలించాలి.

మన దేశంలో ప్రమాణాలు

ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ మార్కెట్ విస్తరిస్తుండటంతో వినియోగదారులకు స్పష్టత ఉండేలా భారతీయ ప్రమాణాల సంస్థ (దీ×ూ) ×ూ 19469:2025 జీవఎవశ్రీశ్రీవతీఎ: జశీఅంబఎవతీ జశీఅటఅఎవఅఎవ అఅ్ష్ట్రవ ఐఱఎశీఅఎ ×అఎబర్తీఎ అనే ప్రమాణాన్ని రూపొందించింది. దీని ముఖ్య ఉద్దేశం సహజ వజ్రాలు, ల్యాబ్‌గ్రోన్ వజ్రాలు, మార్పు చేసిన వజ్రాలు, నకిలీ వజ్రాలు, ఇతర ప్రత్యామ్నాయ రాళ్ల మధ్య స్పష్టమైన తేడాలను తెలియజేయడం. ఈ ప్రమాణంలో ముఖ్యంగా ప్రస్తావించిన అంశాలు...

-- ప్రయోగశాలలో తయారైన వజ్రాలను అని స్పష్టంగా పేర్కొనాలి.

-- సహజ వజ్రం, ల్యాబ్ గ్రోన్ వజ్రం అనే తేడాను దాచిపెట్టే పదజాలాన్ని వాడకూడదు.

-- వజ్రాలకు చేసిన అదనపు మార్పుల వివరాలు వెల్లడించాలి.

-- వజ్రంలా కనిపించే ఇతర రాళ్లను నిజమైన వజ్రాలుగా ప్రచారం చేయకూడదు.

పది సూత్రాలు

ల్యాబ్ గ్రోన్ డైమండ్ విషయంలో గుర్తుంచుకు తీరాల్సిన చెక్‌లిస్ట్

1) వజ్రం నిజంగా ల్యాబ్ గ్రోన్ డైమండేనా?
2) +×ూ లేదా IGI వంటి స్వతంత్ర సంస్థ రిపోర్టు ఉందా?
3) ఎఎ లేదా జఎణ పద్ధతిలో తయారైందా?
4) ఏవైనా అదనపు మార్పులు చేశారా?
5) కట్, కలర్, క్లారిటీ, క్యారెట్ వివరాలు ఏమిటి?
6) వజ్రం, బంగారం ధరలు విడివిడిగా పేర్కొన్నారా?
7) బంగారానికి దీ×ూ హాల్‌మార్క్ ఉందా?
8) ఎక్స్ఛేంజ్, బైబ్యాక్ నిబంధనలు రాతపూర్వకంగా ఉన్నాయా?
9) తిరిగి విక్రయిస్తే ఎంత విలువ రావచ్చు?
10) సర్టిఫికెట్ వివరాలు వెబ్‌సైట్లో ఉన్నాయా?

ధరలు తగ్గుతున్నాయా...

2025 అక్టోబర్‌లో రాయిటర్స్ ప్రచురించిన కథనం ప్రకారం, 2018 నుంచి ఒకటి, రెండు క్యారెట్ల ల్యాబ్ గ్రోన్ వజ్రాల సగటు హోల్‌సేల్ ధరలు 96 శాతం వరకు తగ్గాయి. ఇక డి బీర్స్ గ్రూప్ 2026 జూన్ డైమండ్ రిపోర్టు ప్రకారం, 2020 నుంచి 2026 నాటికి ల్యాబ్ గ్రోన్ వజ్రాల హోల్‌సేల్ ధరలు 93 శాతం తగ్గాయి. ఈ గణాంకాలు అంతర్జాతీయ హోల్‌సేల్ మార్కెట్‌కు సంబంధించినవి కాబట్టి మన దేశంలోనూ ఇదే శాతం ధర తగ్గిందని అనుకోలేం! కానీ, ఉత్పత్తి పెరుగుదల, ధరల పోటీ, భవిష్యత్తులో సరఫరా పెరిగే అవకాశం గురించి ఇవి ఒక సూచన ఇస్తాయి. ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ భవిష్యత్తు వజ్రాల పరిశ్రమలో ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ ఓ విప్లవం. ఒకప్పుడు అత్యంత ఖరీదైన ఆభరణంగా భావించిన వజ్రం ఇప్పుడు మరింత ఎక్కువమందికి అందుబాటులోకి వస్తున్నది. మరీ ముఖ్యంగా జెన్ జీ, వివాహం చేసుకునే జంటలు, తక్కువ బడ్జెట్‌లో ఆకర్షణీయమైన ఆభరణాలు కొనాలనుకునేవారు వీటిపై ఆసక్తి చూపిస్తున్నారు. మన దేశంలో అయితే ఈ పరిశ్రమకి ఇంకాస్త ప్రత్యేక స్థానమే ఉంది. సూరత్ లాంటి నగరాలు వజ్రాల కటింగ్, పాలిషింగ్ పరిశ్రమకు అంతర్జాతీయ గుర్తింపు పొందాయి. సహజ వజ్రాలతో పాటు ల్యాబ్ గ్రోన్ వజ్రాల తయారీ, ప్రాసెసింగ్ రంగాల్లోనూ భారత్ కీలక పాత్ర పోషిస్తున్నది. ×జ=ూ నివేదిక ప్రకారం, మన దేశంలో పాలిష్ చేసిన వజ్రాల ఎగుమతుల్లో ల్యాబ్ గ్రోన్ వజ్రాల వాటా 2019లో ఒక శాతం ఉండగా, 2025 నాటికి ఎనిమిది శాతానికి చేరింది.

రేపటితో ముగియనున్న జేఈఈ మెయిన్ దరఖాస్తుల గడువు..!



జేఈఈ మెయిన్ ధరఖాస్తుల గడువు రేపటితో ముగియనున్నదని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా) తెలిపింది. అభ్యర్థులు ఆఖరి నిమిషం వరకు వేచి చూడవద్దని సూచించింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 13.29 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 11.19 లక్షల మందికిపైగా అభ్యర్థులు ఫీజు కూడా చెల్లించి తమ దరఖాస్తులను విజయవంతంగా సమర్పించారని వెల్లడించింది. అభ్యర్థులు ఎవరూ తమ దరఖాస్తును అసంపూర్తిగా వదిలేయవద్దని, అప్లికేషన్ సమర్పించి, ఫీజు చెల్లించి, అదేరోజు కన్ఫర్మేషన్ పేజీని కూడా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. కాగా జేఈఈ మెయిన్‌కు ఈ నెల 22న అర్ధరాత్రి వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగనుంది. రూ.500 లేట్ ఫీజుతో నవంబర్ 26 వరకు అవకాశం ఉంది.

25నుంచి హైటెక్స్‌లో పౌల్ట్రీ ఎక్స్‌పో



ఈ నెల 25 నుంచి 27 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 18వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో అంతర్జాతీయ ప్రదర్శన జరుగనున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని ప్రారంభించనున్నారు. ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన ఆధ్వర్యంలో 7 హాళ్లలో జరగనున్న ఈ ఎక్స్‌పోలో 550కిపైగా సంస్థలు తమ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయి. 125 దేశాల నుంచి 51వేల మందికిపైగా పౌల్ట్రీ రంగ నిపుణులు, వ్యాపారవేత్తలు పాల్గొననున్నారు. కాగా, ఈ ప్రదర్శనకు ముందుగా 24న హెచ్ఐసీసీ-నోవాటెల్‌లో నిర్వహించే పౌల్ట్రీ నాలెడ్జ్ డే-2026ను కేంద్ర సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్‌పీ సింగ్ బఘేల్ ప్రారంభిస్తారు. ఇక ఈ మూడు రోజుల ప్రదర్శనలో ఫార్మ్ ఆటోమేషన్, ఏఐ, దాణా నిర్వహణ, కోళ్ల ఆరోగ్యం, వెటర్నరీ వైద్యానికి సంబంధించిన నూతన ఆవిషరణలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. దేశంలో 50-60 లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద గుడ్ల ఉత్పత్తిదారుగా భారత్ నిలువడంలో కీలకపాత్ర పోషిస్తున్న పౌల్ట్రీ రంగానికి.. ఈ ఎక్స్‌పో అంతర్జాతీయ వ్యాపార అవకాశాలను కల్పించగలదని ఐపీఈఎంఏ అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బాయస్ తెలిపారు. సందర్శకులు పాల్గొనవచ్చన్నారు.

నాట్కోకు యూఎస్ఎఫ్‌డీఏ అభ్యంతరాలు



హైదరాబాద్‌లో నాట్కో ఫార్మాకు చెందిన కొత్తూరు తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అనంతరం అమెరికా ఆరోగ్య నియంత్రణ సంస 7 అభ్యంతరాలను జారీ చేసింది. ఈ మేరకు కంపెనీ శనివారం తెలిపింది. ఈ నెల 12 నుంచి 20 వరకు తనిఖీలు జరిగినట్టు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. తనిఖీ ముగిసిన తర్వాత ఫామ్-483లో 7 అభ్యంతరాలు అందినట్టు పేర్కొన్నది. కాగా, యూఎస్ఎఫ్‌డీఏ నిబంధనల ప్రకారం.. చట్టాల ఉల్లంఘనలుగా పరిగణించదగిన పరిస్థితులున్నట్టు తనిఖీ అధికారులు భావించినప్పుడు, తనిఖీ పూర్తయిన తర్వాత సంస్థ యాజమాన్యానికి ఫామ్-483 జారీ చేస్తారు.

అరబిందో ఏపీ ప్లాంట్‌కు..

అరోబిందో అనుబంధ సంస్థ ఎపిటోరియా ఫార్మాకు చెందిన ఆంధ్రప్రదేశ్‌లోని ఔషధ క్రియాశీల ముడి పదార్థాల తయారీ కేంద్రానికి యూఎస్ఎఫ్‌డీఏ 'వాలంటరీ యాక్షన్ ఇండికేటెడ్' వర్గీకరణ ఇచ్చింది. వీఏఐ వర్గీకరణ అంటే.. తనిఖీలో అభ్యంతరకర పరిస్థితులు లేదా పద్ధతులు గుర్తించినప్పటికీ, వాటిపై పరిపాలనాపరమైన లేదా నియంత్రణ చర్యలు తీసుకోవడానికి, సిఫారసు చేయడానికి యూఎస్ఎఫ్‌డీఏ సిద్ధంగా లేదని అర్థం.

స్నేహ గ్రూప్‌పై ఐటీ దాడులు



హైదరాబాద్, మహబూబ్‌నగర్, విజయవాడ సహా రెండు తెలుగు రాష్ట్రాల్లోని స్నేహ గ్రూప్ కంపెనీలపై ఆదాయ పన్ను శాఖ అధికారులు మెరుపు దాడులు చేశారు. నకిలీ బిల్లుల లావాదేవీలేమైనా జరిగాయా? ఆదాయానికి మించిన ఆస్తులేమైనా ఉన్నాయా? అనేది ఆరా తీస్తూ 16 ప్రాంతాల్లోని గ్రూప్ కార్యాలయాలు, కేంద్రాల్లో ఏక కాలంలో పెద్ద ఎత్తున సోదాలు చేశారు. గ్రూప్ డైరెక్టర్లు డెండి రామ్‌రెడ్డి, వరుణ్‌రెడ్డి, స్నేహ నివాసాల్లోనూ తనిఖీలు జరిగినట్టు సమాచారం. హైదరాబాద్‌లోని కొండాపూర్ కేంద్రంగా స్నేహ గ్రూప్ పౌల్ట్రీ, అగ్రిబిజినెస్ వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

తుక్కుగూడలో మాక్ ప్రాజెక్ట్స్ విల్లాలు



ప్రముఖ హైదరాబాదీ రియల్టీ సంస్థ మాక్ ప్రాజెక్ట్స్.. తుక్కుగూడ, మహేశ్వరం సమీపంలోని శ్రీశైలం హైవే కారిడార్‌లో 'మాక్ ఫెర్న్, మాక్ ప్రైమ్' పేరిట ప్రశాంతతకు, ఆరోగ్యకరమైన జీవనశైలికి అనుగుణంగా లగ్జరీ గేటెడ్ విల్లా కమ్యూనిటీ ప్రాజెక్టులను ప్రారంభించింది. ఈ ప్రాజెక్ట్‌కు ు+ =జు=ూా ×ణ:ూ02400010645 ఉన్నదని సంస్థ తెలిపింది. సంస్థ ఎండీ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రెండు ప్రాజెక్ట్‌లు నిర్మిస్తున్నాం. 15 ఎకరాల్లో 109 ప్రీమియం 4 బెడ్‌రూమ్ ++2 విల్లాలతో ఫెర్న్ విల్లాస్ ఒకటి. 38 బుటిక్ ++2 విల్లాలతో ప్రైమ్ రోజ్‌వుడ్ విల్లాస్ మరొకటి' అన్నారు.

సీనియర్ హీరోల జోడీలు - వెంకీ మామ డిఫరెంట్ రూట్!



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సీనియర్ స్టార్ హీరోల చిత్రాలకు హీరోయిన్లను ఎంపిక అన్నది ఎప్పుడూ పెద్ద టాస్క్. మారుతోన్న కాలంతో పాటు కథలు మారుతున్నా? 60 ప్లస్ వయసున్న అగ్ర హీరోల సరసన గ్లామర్ పరంగా, పర్‌ఫార్మెన్స్ పరంగా సెట్ అయ్యే జోడీలను వెతకడం సవాలుగా మారుతోంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో సీనియర్ హీరోల తదుపరి ప్రాజెక్టులలో కథానాయికల ఎంపిక ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. కొందరు హీరోలు కలిసొచ్చిన పాత జోడీల వైపే మొగ్గు చూపుతుండగా? మరికొందరు మాత్రం సరికొత్త కాంబినేషన్లతో ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. ఈ జాబితాలో ముందుగా నందమూరి బాలకృష్ణ గురించి చెప్పుకోవాలి. బాలయ్య తాజా చిత్రాల కోసం ప్రయోగాలకు వెళ్లకుండా ఇప్పటికే అలవాటైన, బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ రేట్ ఉన్న సీనియర్ హీరోయిన్లనే ప్రిఫర్ చేస్తున్నారు. లేడీ సూపర్‌స్టార్ నయనతార లేదా బాలీవుడ్ వెర్సటైల్ నటి విద్యాబాలన్ వంటి పరిచయమున్న నటీమణులతోనే స్క్రీన్ షేర్ చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. సీనియర్ భామలైతేనే బాలయ్య ఇమేజ్‌కు, ఆయన చేసే హుందాతనమైన పాత్రలకు పర్‌ఫెక్ట్‌గా సెట్ అవుతారని దర్శకులు భావిస్తున్నారు. మరోవైపు కింగ్ అక్కినేని నాగార్జున రూట్ కూడా ఇలాగే ఉంది. 90వ దశకంలో నాగార్జున - టబు కాంబినేషన్ వెండితెరపై ఎంతటి మ్యాజిక్ క్రియేట్ చేసిందో తెలిసిందే. -నిన్నే పెళ్లాడుతా-, -అవిడ మా ఆవిడే- వంటి క్లాసిక్ హిట్స్ తర్వాత ఈ క్రేజీ కాంబో మళ్లీ ఇన్నాళ్లకు తెరపైకి రానుండటం హాట్ టాపిక్‌గా మారింది. ఇద్దరి మధ్య ఉండే కెమిస్ట్రీ ఐకానిక్ కావడంతో మరోసారి వింటేజ్ జోడీని వెండితెరపై చూడటానికి అక్కినేని అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి విషయానికి వస్తే.. దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్టులో హీరోయిన్ ఎంపిక పూర్తయినట్లు తెలుస్తోంది. గతంలో -ఖైదీ నెంబర్ 150-, -ఆచార్య- చిత్రాలలో చిరు సరసన మెరిసిన చందమామ కాజల్ అగర్వాల్ కే కొత్త సినిమాలో మరోసారి అవకాశం దక్కినట్లు తెలుస్తోంది. సీనియర్ హీరోల లీగ్‌లో కాజల్ కు క్రేజ్ ఉండటం, మెగాస్టార్‌తో మంచి సింక్ ఉండటంతో మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇలా సీనియర్ స్టార్లందరూ సేఫ్ జోన్‌లో పాత జోడీల వైపు వెళ్తుంటే విక్టరీ వెంకటేష్ మాత్రం పూర్తిగా భిన్నమైన రూట్ ఎంచుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా కోసం వెంకీ కోసం ఏకంగా కీర్తి సురేష్ తో జతకడుతున్నారని సమాచారం. ఇప్పటి వరకూ కీర్తి ఏ సీనియర్ స్టార్ తోనూ నటించలేదు. తొలిసారి వెంకీతోనే ఆ ఛాన్స్ తీసుకుంటుంది. దీంతో వెండి తెరపై ఈ కాంబినేషన్ ఎలా ఎంటుంది?



పైకి నరహంతకుడులా కనిపించినా ఎన్టీఆర్ పాత్రలో ట్విస్ట్ ఇదే!

టాలీవుడ్ మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్.. కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న'డ్రాగన్' చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలేర్పడిన సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన టీజర్ వెబ్ లో సునామీ స్పీడ్ తో దూసుకువెళ్లింది. తాజా ఇంటర్వ్యూలో దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాకు సంబంధించిన పలు సంచలన విషయాలను షేర్ చేస్తూ ఎన్టీఆర్ పాత్రలోని ఒక షేడ్ గురించి ప్రత్యేకించి నొక్కి చెప్పారు. ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత కాస్టలీ విలన్‌గా ఈ చిత్రంలో ఎన్టీఆర్ క్యారెక్టర్‌ను డిజైన్ చేశామని తమలో తాము జోక్ చేసుకుంటూ ఉంటామని నీల్ వెల్లడించారు. తాను ఇప్పటివరకు రాసిన పాత్రలన్నింటిలోనూ తారక్ పోషిస్తున్న పాత్ర అత్యంత డార్క్ - నెగెటివ్ షేడ్స్ కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ అంతటి భారీ మాస్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ హీరో ఇలాంటి ఒక ప్రయోగాత్మక, రిస్కీ పాత్రను చేయడానికి ఒప్పుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ పాత్రను 'లూగర్ - ది అసస్సిన్ ఇన్ చీఫ్' అనే పేరుతో ఒక హంతకుడిగా పరిచయం చేయడం వెనుక తనకు చాలా స్పష్టత ఉందని.. ప్రేక్షకులను తప్పుదోవ పట్టించకూడదనే అలా చేశామని నీల్ తెలిపారు. 'లూగర్' అనేది ఒక రకమైన పిస్టల్ లేదా గన్ పేరు నుండి తీసుకున్నామని.. దీనికి సినిమాలో ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈ సినిమా ముగింపు సీన్‌ను లాక్ చేసిన తర్వాత... ఆ పాయింట్‌కు హీరో క్యారెక్టరైజేషన్‌ను సరిగ్గా జస్టిఫై చేయడానికి తనకు దాదాపు 3 సంవత్సరాల సమయం పట్టిందని అన్నారు. కేజీఎఫ్ (రాకీ), సలార్ (దేవా), డ్రాగన్ (లూగర్) లతో కూడిన తన గ్రే-షేడ్స్ (మారల్లీ కాంప్లెక్స్) క్యారెక్టర్ల ట్రయాలజీలో ఇదే చివరి చిత్రమని ప్రశాంత్ నీల్ అధికారికంగా ప్రకటించారు. ఈ మూడు కథలు కూడా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాలంలోనే మొదలవుతాయని.. ఆ కాలంలో సామ్రాజ్యాలు స్థాపించడానికి ఉన్న అవకాశాలు తనను బాగా ఆకర్షించాయని డైరెక్టర్ చెప్పారు. అయితే తన గత చిత్రాల్లా కాకుండా.. ఈ సినిమా ముంబై, కోల్‌కతా వంటి నిజమైన నగరాల నేపథ్యంలో ఒక అరాచక (డిస్టోపియన్) వాతావరణంలో సాగుతుందని తెలిపారు. బ్రిటీషర్లు భారతదేశాన్ని విడిచిపెట్టి వెళ్లే సమయంలో.. ఆ తర్వాత సాగిన ఓపియం (నల్లమందు), హెరాయిన్ డ్రగ్స్ వ్యాపారాల బ్యాక్‌డ్రాప్‌లో ఈ కథ నడుస్తుందని క్లారిటీ ఇచ్చారు. ఎన్టీఆర్‌కు డ్రామా -కథా ఎమోషన్లపై అద్భుతమైన పట్టు ఉందని, -మహాభారతంలో అసలైన విజేత శకుని- అని ఎన్టీఆర్ చెప్పిన మాట తనను బాగా ఆలోచింపజేసిందని గుర్తుచేసుకున్నారు. ఈ అసస్సిన్ పాత్ర కోసం ఎన్టీఆర్ ఎంతో అంకితభావంతో పని చేసారని, పాత్ర పర్ఫెక్షన్ కోసం తారక్ చాలా కష్టపడ్డారని కొనియాడారు. ఈ సినిమాలో కేవలం హీరో మాత్రమే కాకుండా అనిల్ కపూర్, రుక్మిణీ వసంత్ వంటి ప్రతి ఒక్క పాత్రకూ ఒక బలమైన బ్యాక్ స్టోరీ ఉంటుందని.. పాత్రలే కథను ముందుకు నడిపిస్తాయని చెప్పారు. అలాగే, విజువల్స్ పరంగా తన గత చిత్రాలలా కెమెరాను విపరీతంగా తిప్పకుండా.. ఈసారి చాలా లేజీగా వాడుతూ నటీనటుల పర్ఫార్మెన్స్‌ను క్యాప్చర్ చేయడానికి ప్రాధాన్యత ఇచ్చానని నీల్ తెలిపారు. ఇంటర్వ్యూ ముగింపులో ప్రశాంత్ నీల్ ప్రేక్షకులకు ఒక ఊహించని పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. -డ్రాగన్- గ్లింప్స్ చూసి ఇదొక డార్క్ గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటే పొరపాటని హెచ్చరించారు. పైకి నెగెటివ్ షేడ్స్, డ్రగ్స్ మాఫియా, హంతకుడి పాత్రలా కనిపించినా.. అంతిమంగా తాము ఇండియన్ స్క్రీన్‌పై అత్యంత అద్భుతమైన దేశభక్తి చిత్రాన్ని చూపించబోతున్నామని స్పష్టం చేశారు. ప్రశాంత్ నీల్ మార్క్ డార్క్ డిస్టోపియన్ యాక్షన్‌కు.. ఎన్టీఆర్ నటనకు తోడు ఈ -దేశభక్తి- అనే కోణం తోడవడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి.





మెగా 158 ప్రారంభం



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 158వ చిత్రం గురువారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్నారు. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత చిరంజీవి-బాబీ కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలేర్పడ్డాయి. ముహూర్తపు సన్నివేశానికి అగ్ర హీరో పవన్‌కల్యాణ్ క్లాప్‌నివ్వగా, సుస్మిత కొణిదెల కెమెరా స్విచాన్ చేశారు. తొలిషాట్‌కు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. మాస్‌తో పాటు క్లాస్‌నూ అలరించేలా దర్శకుడు బాబీ కొల్లి అద్భుతమైన కథను సిద్ధం చేశారని, మెగాభిమానులకు ఓ పండగలా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ తెలిపారు. శుక్రవారం నుంచి హైదరాబాద్‌లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. అనశ్వర రాజన్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: విజయ్ కార్తీక్ కన్నన్, సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, సంభాషణలు: భాను-నందు, స్క్రీన్‌ప్లే: కోన వెంకట్, కె.చక్రవర్తి రెడ్డి, రచన-దర్శకత్వం: బాబీ కొల్లి.

సాంగ్ షూట్‌తోనే హైప్ పెంచిన వారణాసి..

రాజమౌళి మాస్టర్ ప్లాన్ ఇదే!

టాలీవుడ్‌లో భారీ సినిమాలంటే సాధారణంగా సంవత్సరాల పాటు కొనసాగే షూటింగ్‌లు, తరచూ వాయిదాలు, అప్‌డేట్స్ కోసం ఎదురుచూసే అభిమానులు గుర్తుకొస్తారు. కానీ దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న వారణాసి విషయంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా రూపొందుతున్న ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ షూటింగ్ ఊహించిన దానికంటే వేగంగా సాగుతుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పలుమార్లు లొకేషన్ మారుస్తూ విభిన్న షెడ్యూల్స్ పూర్తి చేసిన చిత్రబృందం ప్రస్తుతం హైదరాబాద్‌లోని కాటేదాన్ ప్రాంతంలో ప్రత్యేకంగా వేసిన భారీ సెట్‌లో కీలకమైన సాంగ్ షూటింగ్ లో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ షూటింగ్ లో మహేష్ బాబు కూడా పాల్గొనడం విశేషం. రాజమౌళి గత సినిమాల ట్రాక్ రికార్డ్ చూస్తే బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి ప్రాజెక్టులు సంవత్సరాల పాటు షూటింగ్ జరుపుకున్నాయి. కానీ వారణాసి విషయంలో మాత్రం ఆయన ప్లానింగ్ పూర్తిగా కొత్త దిశలో సాగుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముందుగానే పూర్తి ప్రీ విజువలైజేషన్, షెడ్యూల్ ప్లానింగ్, మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగం వంటి అంశాల వల్ల షూటింగ్ వేగం పెరిగిందని టాలీవుడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా ప్రతి షెడ్యూల్‌ను కచ్చితమైన టైమ్‌లైన్‌తో పూర్తి చేస్తున్నారని తెలుస్తోంది. ఇదే ఇప్పుడు అభిమానుల్లో మరింత నమ్మకాన్ని పెంచుతోంది. ఎందుకంటే భారీ అంచనాలున్న సినిమాలు ఆలస్యం కాకుండా ప్లాన్ ప్రకారం ముందుకు సాగడం చాలా అరుదుగా కనిపించే విషయం. కాగా ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ గా కనిపించనున్నారు. ఇప్పటికే ఈ కాంబినేషన్ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తిని పెంచింది. ఇక రాజమౌళి స్టైల్‌లో కథను గ్లోబల్ లెవల్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్నారని ప్రచారం సాగుతోంది. తాజాగా జరుగుతున్న సాంగ్ షూట్ కూడా కేవలం సాంగ్ కోసమే కాకుండా కథలో కీలకమైన విజువల్ టర్నింగ్ పాయింట్‌గా ఉండబోతుందనే చర్చ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. రాజమౌళి సినిమాల్లో పాటలు కూడా కథను ముందుకు తీసుకెళ్లేవిగా నిలుస్తాయనే విషయం తెలిసిందే. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటం మరో పెద్ద ఆకర్షణగా మారింది. ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి- కీరవాణి కాంబినేషన్ నుంచి వస్తున్న ఆల్బమ్ కావడంతో మ్యూజిక్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక నిర్మాతలు కెఎల్ నారాయణ, ఎస్.ఎస్ కార్తికేయ ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. విజువల్స్, యాక్షన్ ఎపిసోడ్స్, ఇంటర్నేషనల్ లొకేషన్స్ పరంగా వారణాసి భారతీయ సినిమాకు కొత్త స్థాయి తీసుకురాబోతుందనే టాక్ బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ స్పీడ్ చూస్తుంటే వారణాసి కేవలం మరో రాజమౌళి సినిమాలా కాదు, ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌ను మార్చే ప్రాజెక్ట్‌గా నిలవొచ్చనే అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే అభిమానులు ప్రతి చిన్న అప్‌డేట్‌ను వైరల్ చేస్తుండగా, 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో అన్న ఆసక్తి రోజు రోజుకూ పెరుగుతోంది.



'మెరుపు' మెమొరీస్ పెద్దితో చరణ్ కోరిక తీరుతున్నట్లేనా?

ముఖ్యంగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకున్నా.. మెరుపు ఆగిపోవడం బాధ కలిగించిందని ఆయన చెప్పడంతో మళ్లీ ఆ ప్రాజెక్టు గురించి చర్చ మొదలైంది.

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అప్ కమింగ్ మూవీ పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న ఆ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ద్వారా తనకు ఎన్నాళ్లుగానో ఉన్న కోరిక నెరవేరుతోందని ఇటీవల ప్రమోషన్స్ లో చరణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకున్నా.. మెరుపు ఆగిపోవడం బాధ కలిగించిందని ఆయన చెప్పడంతో మళ్లీ ఆ ప్రాజెక్టు గురించి చర్చ మొదలైంది. మెరుపు అనేది రామ్ చరణ్ కెరీర్ లో ఎంతో గ్రాండ్ గా స్టార్ట్ అయిన సినిమా. మగధీర వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత చరణ్ మార్కెట్ ఒక్కసారిగా పెరిగిన సమయంలో ఆ ప్రాజెక్ట్ అనౌన్స్మెంట్ వచ్చింది. కోలీవుడ్ డైరెక్టర్ ధరణి దర్శకత్వంలో 2010 ఏప్రిల్ 30న ఆ సినిమా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత ఆర్ బీ చౌదరీ తన సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మించేందుకు ముందుకొచ్చారు. లాంచింగ్ రోజు మెగాస్టార్ చిరంజీవి క్లాప్ కొట్టడం అప్పట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ సినిమాను కంప్లీట్ ఫుట్ బాల్ స్పోర్ట్స్ లవ్ స్టోరీగా ప్లాన్ చేశారు. చిరంజీవి కెరీర్ లో వచ్చిన విజేత తరహాలో ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందించాలని భావించారు. అందుకే ఆ కథపై చరణ్ కూడా ప్రత్యేక ఆసక్తి చూపినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. హీరోయిన్ ఎంపిక విషయంలో పలుమార్లు మార్పులు చోటుచేసుకున్నాయి. మొదట బాలీవుడ్ నటి షాజన్ పదాంసీ పేరు వినిపించగా, తర్వాత కాజల్ అగర్వాల్ ను ఫైనల్ చేశారు. అయితే డేట్స్ సమస్యల కారణంగా ఆమె తప్పుకోవడంతో మరో హీరోయిన్ కోసం ప్రయత్నాలు జరిగాయి. షూటింగ్ మొదలయ్యేలోపే సినిమాకు ఆటంకాలు మొదలయ్యాయి. అయితే అసలు సమస్య బడ్జెట్ దగ్గర వచ్చి ఆగిపోయిందని తెలుస్తోంది. మొదట ఆ సినిమాకు సుమారు రూ.35 కోట్ల బడ్జెట్ అనుకున్నట్లు సమాచారం. కానీ దర్శకుడు అదనంగా మరో భారీ మొత్తాన్ని కోరడంతో నిర్మాతలు కాస్త వెనకడుగు వేసినట్లు టాక్ వినిపించింది. అయినా చరణ్, చిరంజీవి ఎంకరేజ్మెంట్ తో చెన్నైలో మొదటి షెడ్యూల్ ప్రారంభించారు. కేవలం 15 రోజుల షూటింగ్ కే దాదాపు రూ.8 కోట్లు ఖర్చవడం నిర్మాతలకు షాక్ ఇచ్చిందని అప్పట్ల చర్చ జరిగింది. అంతేకాదు షూటింగ్ అనంతరం వచ్చిన రష్ అవుట్ పుట్ ఆశించిన స్థాయిలో లేదని సమాచారం. చిరంజీవి కొన్ని మార్పులు సూచించినప్పటికీ, కథ, ట్రీట్మెంట్ విషయంలో అనుకున్న ఫలితం రాదనే అభిప్రాయం ఏర్పడిందట. మరోవైపు షూటింగ్ ఆలస్యం, హీరోయిన్ డేట్స్ సమస్యలు కూడా కలిసి రావడంతో చివరకు ఆ ప్రాజెక్ట్ ను పూర్తిగా నిలిపివేశారని వినికిడి. అయితే మెరుపు ఆగిపోవడం చరణ్ ను వ్యక్తిగతంగా నిరాశకు గురి చేసినట్లు ఆయన లేటెస్ట్ కామెంట్స్ తో అర్థమవుతోంది. స్పోర్ట్స్ జానర్ పై ఉన్న ఆసక్తి అప్పటినుంచే ఉన్నప్పటికీ, సరైన కథ కోసం ఎదురు చూశారు. ఇప్పుడు పెద్ది రూపంలో ఆ కల నిజమవుతుండటంతో అభిమానుల్లో కూడా భారీ అంచనాలు పెరిగాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో స్పోర్ట్స్ డ్రామాగా బుచ్చిబాబు ఆ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఏదేమైనా ఒకప్పుడు మధ్యలో ఆగిపోయిన మెరుపు జ్ఞాపకాలు ఇంకా వెంటాడుతున్నా.. ఇప్పుడు పెద్దితో చరణ్ కోరిక తీరనుందనే చెప్పాలి.

This newspaper is Owned and Published by KANTIPUDI RAVENDRA from **H. NO. 319, 2ND FLOOR, BHAGATHSINGH NAGAR, PHASE 1, SARDAR PATEL NAGAR, NEAR SRADHA SCHOOL, VENKATESWARA SWAMY TEMPLE kPHB, KUKATPALLY, MEDCHAL MALKAJGIRI, TELANGANA- 500072.** Edtor: KANTIPUDI RAVENDRA, Printed by BANDLA SAIBABU from PLOT NO. A-221, ROAD NO.14, INDUSTRIAL PARK, NACHARAM, HYDERABAD, MEDCHAL MALKAJGIRI, TELANGANA- 500076. PRGI REGD NO.: TGTEL26/A4986. Phone: 9392666319. Email ID: prabhathakiranam@gmail.comCorporate Office: HIG 79, VNR RESIDANCY, VENKATARAMANA COLONY, KUKATPALLY, HYDERABAD, 500085